## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 54 మంగళవారం, సెప్టెంబరు 24, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




# సంక్షేమ పథకాలన్నీ డిజిటల్ కార్డుతోనే!

**అమలవుతున్న రాష్ట్రాల్లో అధ్యయనం.. కార్డులపై సీఎం సమీక్ష**

**ప్రతి నియోజకవర్గంలో ఒక పట్టణ, గ్రామీణ ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టు**

**డిజిటల్ కార్డులో కుటుంబంలోని ప్రతి సభ్యుడి హెల్త్ ప్రొఫైల్: రేవంత్**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతి పథకానికి ఇకపై ఒకే కార్డు ఆధారం కానుంది. అదే డిజిటల్ కార్డు. ప్రతి కుటుంబానికీ ఇచ్చే ఈ డిజిటల్ కార్డులో కుటుంబసభ్యుల వివరాలన్నీ నమోదై ఉంటాయి. ఆరోగ్య, సంక్షేమ పథకాలతో పాటు రేషన్ సరుకులకు సైతం ఉపయోగపడేలా ఈ కార్డును రూపొందించనున్నారు. కుటుంబానికి చెందిన ఆధార్ కార్డు లేదా సెల్ నంబర్‌ను ఈ డిజిటల్ కార్డుతో అనుసంధానిస్తారు. ప్రస్తుతం కర్ణాటక, రాజస్తాన్, మహారాష్ట్ర, హరియాణా రాష్ట్రాల్లో కుటుంబ ఆర్యోగానికి సంబంధించిన సమాచారాన్ని డిజిటల్ కార్డులో పొందుపరిచి ఉపయోగిస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి అన్ని ప్రభుత్వ పథకాలకు చిప్ అమర్చిన ఒకే డిజిటల్ కార్డు ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చింది. ఇందులో ఒక్కో పథకానికి ఒక్కో నంబర్‌ను కేటాయిస్తారు. తొలిదశలో ప్రయోగాత్మకంగా ప్రతి నియోజకవర్గంలో ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఈ విధానాన్ని అమలు చేసేందుకు రంగం సిద్ధమైంది. అయితే ప్రయోగాత్మకంగా అమల్లోకి తీసుకురావడానికి ముందే ఆయా రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాన్ని అధ్యయనం చేయాలని, అక్కడ ఎదురవుతున్న సమస్యలు ఇక్కడ తలెత్తకుండా పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అధికారుల బృందాన్ని అక్కడకు పంపించాలని నిర్ణయించారు.

**అన్ని రికార్డులు ఒకే దగ్గర..:** కేవలం ఆరోగ్యానికి సంబంధించిన అంశాలే కాకుండా.. ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, ఆ కుటుంబ సభ్యులకు అందుతున్న పథకాల వివరాలను కూడా

(మిగతా 2వ పేజీలో)



# 36.80 లక్షల ఎకరాల్లో సన్నరకాల సాగు

- ఈసారి 88 లక్షల టన్నుల సన్నాల దిగుబడి అంచనా
- అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు
- మార్కెట్‌కు వచ్చే సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తాం
- 40 లక్షల ధాన్యం నిల్వ కోసం గోదాములు ఏర్పాటు చేసినట్లు వెల్లడి

# రాష్ట్రంలో ప్రజారోగ్యం అస్తవ్యస్తం




- బీఆర్ఎస్ 'ప్రజారోగ్య కమిటీ' సభ్యుల మండిపాటు
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గాంధీ ఆస్పత్రిలో మాతాశిశు మరణాలు జరిగాయని ఆరోపణ
- గాంధీ ఆస్పత్రిలో పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు
- వారిని అడ్డుకున్న పోలీసులు.. ఆందోళనకు దిగిన కార్యకర్తలు
- ఎమ్మెల్యేలు సంజయ్, గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అరెస్టు



# ఆర్ఆర్ఆర్‌కు వరల్డ్ బ్యాంక్ నిధులు..

- ఇతర రోడ్ల అభివృద్ధికి కూడా.. దక్షిణభాగం అలైన్‌మెంట్
- ఖరారు కోసం రంగంలోకి కమిటీ
- స్మార్ట్, ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ రోడ్లు
- ఫ్యూచరిస్టిక్ ఆటోమేటెడ్ కన్‌స్ట్రక్షన్ విధానంలో నిర్మిస్తాం
- ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో మంత్రి కోమటిరెడ్డి భేటీ

# హజ్ యాత్రకు లక్ష



**మైనార్టీ సంక్షేమ పథకాల పునరుద్ధరణ**

**త్వరలోనే ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం**

**మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూముల అభివృద్ధి**

**సత్వరం కడప హజ్‌హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్**

**నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారం**


**మైనార్టీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

అమరావతి, సెప్టెంబరు 23 : మైనార్టీ వర్గాలకు అందించే సంక్షేమ పథకాలను పునర్‌వ్యవస్థీకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.లక్ష సాయం, ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం కింద నెలకు రూ.10వేలు, రూ.5వేలు ఇస్తామన్న హామీలను త్వరలోని అమల్లోకి తేవాలని సూచించారు. మసీదుల నిర్వహణకు రూ.5 వేలు ఇచ్చే కార్యక్రమానికి కూడా త్వరలో శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు, ఇటీవలి ఎన్నికల్లో ఇచ్చిన హామీల నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని సూచించారు. అమరావతి సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరై కొంతమేర నిర్మాణాలు చేపట్టిన షాదీ ఖానాలు, ఇతర నిర్మాణాలను పూర్తిచేయాలని చెప్పారు. ప్రారంభం కాని పనులను రద్దుచేసి వాటిని పునఃసమీక్షించాలని ఆదేశించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు టీడీపీ ప్రభుత్వం రూ.24కోట్లు మంజూరు చేసిందని, ఆ పనులు 80 శాతం మేర పూర్తయ్యాయని అధికారులు తెలుపగా.. మిగతా పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. అలాగే.. గుంటూరు క్రిస్టియన్ భవన్‌కు గత టీడీపీ ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. ఆ మిగిలిన పనులు కూడా వెంటనే పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. విశాఖపట్నం, గుంటూరు, నంద్యాలల్లో రూ.35 కోట్లు చొప్పున మూడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సైన్స్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు కూడా సీఎం చంద్రబాబు

(మిగతా 2వ పేజీలో)

# టీటీడీ ఆస్తుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

- ప్రభుత్వ ఆస్తులను తనఖాలు పెట్టేసిన గత పాలకులు..
- టీటీడీ ఆస్తుల రక్షణ ప్రభుత్వ బాధ్యత
- గత పాలకులు ప్రభుత్వ ఆస్తులనే తనఖా పెట్టేశారు టీటీడీ, దేవదాయ శాఖ ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా?
- నిరర్థక ఆస్తులంటూ శ్రీవారి ఆస్తులకే ఎసరు పెట్టాలనుకున్నారు
- శ్రీవాణి ట్రస్టు నిధులు మళ్లించేశారు
- గత పాలక మండళ్ల నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయాలి
- సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ విజ్ఞప్తి





# కేజ్రీ కోసం కుర్చీ ఖాళీగా..

## రామాయణంలో భరతుడిలా పాలిస్తా!

**ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆతిశీ వ్యాఖ్యలు**

**నెలలు భరతుడిలా పాలన! కేజ్రీవాల్ మళ్లీ సీఎం అయ్యేదాకా**

**ఆయన కుర్చీ అలాగే ఉంటుంది సీఎం ఆఫీసులో రెండో కుర్చీ**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆతిశీ బాధ్యతలు చేపట్టారు. సోమవారం బాధ్యతలు చేపట్టిన ఆమె.. పక్కనే పాత సీఎం అరవింద్ కేజ్రీవాల్ కుర్చీని ఖాళీగా ఉంచారు. ఆయన వాడిన కుర్చీ పక్కనే మరో కుర్చీలో కూర్చొని ఆతిశీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రామాయణంలో సన్నివేశాన్ని ప్రస్తావించారు. రాముడు వనవాసానికి వెళ్లిన సమయంలో భరతుడు రాజ్యాన్ని ఏలాల్సి వచ్చిందన్నారు. అప్పుడాయన రాముడి పాదుకలు సింహాసనంపై ఉంచి బాధ్యతలు నెరవేర్చారని గుర్తుచేశారు. ఇప్పుడు తనదీ అదే పరిస్థితి అని ఆతిశీ చెప్పారు. భరతుడి స్ఫూర్తితోనే తాను నాలుగు నెలల పాటు ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపిస్తానని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మళ్లీ ఆమ్ ఆద్మీ పార్టీకే పట్టం కడతారని, అరవింద్ కేజ్రీవాల్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. "ఈ కుర్చీ అరవింద్ కేజ్రీవాల్‌దే. ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు

(మిగతా 2వ పేజీలో)

జనసముద్రం

మంగళవారం, సెప్టెంబరు 24, 2024

# 36.80 లక్షల ఎకరాల్లో సన్నరకాల సాగు



హైదరాబాద్: వచ్చే జనవరి నుంచి రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇవ్వనున్న నేపథ్యంలో.. ఖరీఫ్‌లో రైతుల నుంచి సన్న వడ్లు కొనుగోలు చేయనున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులు ఎన్నడూ లేనివిధంగా 36.80 లక్షల ఎకరాల్లో సన్న వడ్లను సాగు చేశారని.. సుమారు 88.09 లక్షల టన్నుల సన్న వడ్ల దిగుబడి ఉంటుందని అంచనా వేస్తున్నామని చెప్పారు. రైతులు మార్కెట్‌కు తీసుకొచ్చే సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. సోమవారం ఉదయం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో 2024-25 ఖరీఫ్ పంట కొనుగోళ్లపై జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి ఉత్తమ్ చెప్పారు. సన్న, దొడ్డు వడ్లు కలిపి ఖరీఫ్‌లో 60.39 లక్షల ఎకరాల్లో సాగయ్యాయని, మొత్తంగా 1.46 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామని వివరించారు. ఇందులో 91.28 లక్షల టన్నులు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సన్నాలు, దొడ్డు వడ్లను వేర్వేరు కేంద్రాల్లో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**డిఫాల్ట్ మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదు**

గతంలో అవకతవకలకు పాల్పడిన మిల్లర్లకు ఇకపై ధాన్యం ఇచ్చేది లేదని మంత్రి ఉత్తమ్ చెప్పారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ తొలివారంలో మొదలయ్యే ధాన్యం కొనుగోళ్లు జనవరి చివరి వరకు కొనసాగుతాయన్నారు. మొట్టమొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వం 40 లక్షల టన్నుల ధాన్యం నిల్వకు వీలుగా గోదాములను సిద్ధం చేసిందని చెప్పారు. ఖరీఫ్‌లో సేకరించిన సన్నాలను జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో అందిస్తామని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

# రాష్ట్రంలో ప్రజారోగ్యం అస్తవ్యస్తం



హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని.. మాతాశిశు మరణాలు, విషజ్వరాలు పెరిగిపోతు న్నాయని బీఆర్ఎస్ 'ప్రజారోగ్య కమిటీ' మండిప డింది. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదని, ఎమర్జెన్సీ పాలన అని ఆరోపించింది. గాంధీ ఆస్పత్రిలో పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్తే పోలీ సులు అడ్డుకోవడం దారుణమని మండిపడింది.

**గాంధీ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత.. నేతల అరెస్టులు..**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరిస్థితుల అధ్యయనం కోసం బీఆర్ఎస్ పార్టీ డాక్టర్ టి.రాజయ్య నేతృత్వంలో.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌లతో కమిటీని వేసింది. సోమవారం ఉదయం తెలంగాణ భవన్ నుంచి గాంధీ ఆస్పత్రికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని.. మాతాశిశు మరణాలపై నిజనిర్ధారణ చేయాలని ఈ కమిటీ నిర్ణయించింది. అయితే కమి టీకి నేతృత్వం వహిస్తున్న టి.రాజయ్యను పోలీ సులు ఉదయమే ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గృహ నిర్బంధం చేశారు. మిగతా ఇద్దరు సభ్యులు డాక్టర్ సంజయ్, డాక్టర్ మెతుకు ఆనంద్ పోలీసుల కళ్లు గప్పి తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మరికొందరు పార్టీ నేతలతో కలసి గాంధీ ఆస్పత్రికి వెళ్లారు. పోలీసులు వారిని ఆస్పత్రి ప్రధాన గేటు వద్దే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత లు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట జరగ డంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు మాగంటి గోపీనాథ్, సంజయ్, మెతుకు ఆనంద్ లను అరెస్టు చేసి నారాయణగూడ ఠాణాకు.. ఇతర నేతలు, కార్యకర్తలను ఈడ్చుకెళ్లి వ్యాన్లలోకి ఎక్కించి బొల్లారం ఠాణాకు తరలించారు. మధ్యాహ్నం తర్వాత నేతలు, కార్యకర్తలను వదిలేశారు.

**రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి**

గాంధీ ఆస్పత్రి ఘటన తర్వాత తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ప్రజారోగ్య కమిటీ సభ్యులు రాజయ్య, సంజయ్, మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లా డారు. సీఎం, మంత్రుల సమీక్ష లేకపోవడంతో.. రాష్ట్రంలో ప్రజారోగ్యం కుంటుపడిందని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు తగ్గిపోయాయని రాజయ్య ఆరోపించారు. నిజనిర్ధారణ కోసం గాంధీ ఆస్పత్రికి వెళ్లిన కమిటీ సభ్యులను పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో విష జ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వం నిద్రపోతోందని డాక్టర్ సంజ య్ విమర్శించారు. ఆస్పత్రుల్లో డొల్లతనం బయట పడుతుందనే తమకు అడ్డుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని డాక్టర్ మెతుకు ఆనంద్ మండిపడ్డారు. నిపుణులైన వైద్యులు లేకే, ఆస్పత్రుల్లో మరణాలు సంభవి స్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**మాతాశిశు మరణాలపై దాపరికం ఎందుకు?**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్న మాతాశిశు మరణాలపై సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దాపరికంగా వ్యవహరి స్తోందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోపించారు. గాంధీ ఆస్పత్రి బయట ఆయన మీడియాతో మాట్లాడారు. తాము నిర్మాణాత్మక అంశాలపైనే పోరాడుతు న్నామని, ప్రతిపక్షంగా ఇది తమ బాధ్యత అని చెప్పారు. సీఎం కార్యాలయం నుంచి వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సరైన సహ కారం లేదని ఆరోపించారు.

# టీటీడీ ఆస్తుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

**ప్రభుత్వ ఆస్తులను తనఖాలు పెట్టేసిన గత పాలకులు..**

**టీటీడీ ఆస్తుల రక్షణ ప్రభుత్వ బాధ్యత**

**గత పాలకులు ప్రభుత్వ ఆస్తులనే తనఖా పెట్టేశారు టీటీడీ, దేవదాయ శాఖ ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా?**

**నిరర్థక ఆస్తులంటూ శ్రీవారి ఆస్తులకే ఎసరు పెట్టాలనుకున్నారు**

**శ్రీవాణి ట్రస్టు నిధులు మళ్లించేశారు**

**గత పాలక మండళ్ల నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయాలి**

**సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ విజ్ఞప్తి**



అమరావతి, సెప్టెంబరు 23 : ప్రభుత్వ ఆస్తులను తనఖాలు పెట్టేసిన గత పాలకులు.. దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా? అనే సందేహం ప్రజల్లో ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'టీటీడీ ఆస్తులు, ఆభరణాలతో పాటు దేవదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాలూ, సత్రాల ఆస్తుల వివరాలు, సదరు ఆస్తుల ద్వారా వస్తున్న రాబడినీ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. తద్వారా దేవుడి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉండటంతో పాటు ఆలయాల పాలక మండళ్లు జవాబుదారీతనంతో పని చేస్తాయి. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది' ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. టీటీడీకి సంబంధించిన ఆస్తులే కాకుండా దేవదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలోనూ ఒక సమీక్ష అవసరమని సీఎం చంద్రబాబును కోరారు. 'తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిపై అచంచల విశ్వాసంతో భక్తులు ఎంతో విశ్వాసంతో ఇచ్చిన ఆస్తులను నిరర్థకం అంటూ విక్రయించాలని వైసీపీ పాలనలోని టీటీడీ పాలక మండలి నిర్ణయించి ప్రకటన కూడా ఇచ్చింది. అసలు నాటి పాలక మండలి స్వామి వారి ఆస్తులను పరిరక్షణ కంటే పప్పుబెల్లాల్లా అమ్మేయడానికే ఎందుకు ఉత్సాహపడింది? వారిని ఆ విధంగా నడిపించింది ఎవరనేది బయటకు తీస్తాం. స్వామి వారి ఆస్తులను గత పాలక మండళ్లకు నేతృత్వం వహించిన వారు కాపాడారా? అమ్మేశారా? అన్న సందేహాలు వస్తున్నాయి. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుంది. ఈ క్రమంలో గత పాలక మండళ్లు టీటీడీ ఆస్తుల విషయంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విజ్ఞప్తి చేస్తున్నా' అని పేర్కొన్నారు. 'వైసీపీ హయాంలో టీటీడీ పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని, ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్కగట్టారు. నిరర్థక ఆస్తుల విక్రయం ద్వారా రూ.100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నించింది. ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్న మేము బలంగా, బాధ్యతగా స్పందించడంతో వేలం ఆగింది' అని గుర్తు చేశారు. తిరుమల శ్రీవారికి కొన్ని శతాబ్దాలుగా రాజులు, భక్తులు ఇచ్చిన నగలు, ఆభరణాల జాబితాను కూడా పరిశీలించి, వాటి పరిస్థితిని కూడా గణించాలని టీటీడీ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. ఎందుకంటే స్థిరాస్తులను అమ్మేయాలని చూసిన వాళ్లు ఆభరణాలు, బంగారం విషయంలో కూడా కచ్చితంగా పెడపోకడలతో ఏవైనా అవాంఛనీయ నిర్ణయాలు తీసుకున్నారా? అనేది తేల్చాల్సి ఉందన్నారు.

# ఎంపాక్స్ క్లేడ్ 1బీ తొలి కేసు




న్యూఢిల్లీ: ప్రపంచంలో 'ఆరోగ్య అత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్1' వేరియంట్ ఎంపాక్స్ వైరస్ భారత్‌లోకి అడుగుపెట్టింది. క్లేడ్ 1బీ పాజిటివ్ కేసు భారత్‌లో నమోదైందని సోమవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి కేరళకు తిరిగొచ్చిన 38 ఏళ్ల వ్యక్తిలో క్లేడ్ 1బీ వైరస్‌ను గుర్తించామని అధికారులు ప్రకటించారు. మలప్పురం జిల్లాకు చెందిన ఈ రోగి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తెలుస్తోంది. క్లేడ్ 1బీ వేరియంట్ కేసులు విజృంభించడతో ఆగస్ట్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించడం తెల్సిందే. విదేశాల నుంచి వస్తూ ఎంపాక్స్ రకం వ్యాధి లక్షణాలతో బాధపడేవారు తక్షణం ఆరోగ్య శాఖకు వివరాలు తెలపాలని ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ సూచించారు. క్లేడ్2 వేరియంట్‌తో ఢిల్లీలోని లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న 26 ఏళ్ల రోగి కోలుకుని శనివారం డిశ్చార్జ్ అయ్యాడని ఆస్పత్రి వర్గాలు సోమవారం వెల్లడించాయి. హరియాణాలోని హిసార్‌కు చెందిన ఈ వ్యక్తి సెప్టెంబర్ ఎనిమిదో తేదీన ఆస్పత్రిలో చేరడం తెల్సిందే.

## సంక్షేమ పథకాలన్నీ డిజిటల్ కార్డుతోనే!

ఈ డిజిటల్ కార్డులో పొందుపర్చనున్నారు. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులుంటే..ఆ కుటుంబానికి ఒక యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ (యూఐఎన్)ను కేటాయించి, కుటుంబసభ్యుల సంఖ్య ఆధారంగా ఆ యూఐఎన్‌కు బై నంబర్ కేటాయిస్తారు. ఆ బై నంబర్ ఎదురుగా ఆ కుటుంబ సభ్యుని పేరు, ఆ సభ్యుడి సమస్త సమాచారం ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ డిజిటల్ కార్డు పూర్తిగా సురక్షితమైనదని, అన్నిరకాల రికార్డులు ఒకే దగ్గర అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కాగా కుటుంబంలోని ప్రతి ఇంటి సభ్యుని హెల్త్ ప్రొఫైల్ అందులో ఉండాలని, తద్వారా దీర్ఘకాలంలో వైద్య సేవలకు ఇది ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య సమాచారంతో పాటు, సంక్షేమ పథకాలు కూడా ఒకేచోట ఒకే క్లిక్‌తో లభ్యమవుతాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

**ఎక్కడైనా సేవలు, రేషన్ పొందేలా..**

రాజస్థాన్, హరియాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కార్డులపై అధ్యయనం చేయాలని, వాటితో కలుగుతున్న ప్రయోజనాలు, ఇబ్బందులపై అధ్యయనం చేసి త్వరగా ఒక సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఉండాలని సూచించారు. లబ్ధిదారులు ఎక్కడైనా రేషన్, ఆరోగ్య సేవలు పొందేలా ఈ కార్డులు ఉండాలని అన్నారు. కుటుంబసభ్యులను జత చేయడం, తొలగింపునకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకునేలా ఉండాలని కూడా సీఎం సూచించారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పర్యవేక్షణకు జిల్లాల వారీగా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, సంగీత సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు లక్ష

అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వేను రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. వక్ఫ్ బోర్డు భూముల అభివృద్ధి పరిచేందుకు అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డుకు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి ఫలాలు కూడా ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, అధికారులు పాల్గొన్నారు.

## కేజ్రీ కోసం కుర్చీ ఖాళీగా..

మరోసారి ఆయన్నే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారు. అప్పటి వరకు ఈ కుర్చీ సీఎం కార్యాలయంలోనే ఉంటుంది. కేజ్రీవాల్ పునరాగమనం కోసం ఎదురుచూస్తూ ఉంటుంది" అని ఆతిశీ చెప్పారు. ఢిల్లీ ఎనిమిదో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీ (43).. ఈ పీఠాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కురాలు. అలాగే మూడో మహిళ. అంతకు ముందు కాంగ్రెస్ తరఫున షీలా దీక్షిత్, బీజేపీ తరఫున సుష్మా స్వరాజ్‌లు ఢిల్లీ ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ప్రస్తుతం దేశంలో ఆతిశీ రెండో మహిళా ముఖ్యమంత్రి. ఇక ఆతిశీతో పాటు ఐదుగురు ఆప్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో నలుగురు పాతవారు కాగా.. ఒకరు కొత్త ఎమ్మెల్యే. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్‌తో పాటు గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్‌లు మంత్రులుగా ప్రమాణం చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వంలో మంత్రిగా 13 శాఖలను చూసుకున్న ఆతిశీ.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా వాటిని తన వద్దే ఉంచుకున్నారు.

**ఇది రాజ్యాంగాన్ని అగౌరవపర్చడమే: బీజేపీ**

ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీ తీరును బీజేపీ తీవ్రంగా ఖండించింది. సీఎం ఆఫీసులో ఆమె కుర్చీ పక్కనే కేజ్రీవాల్ కోసం మరో కుర్చీని ఖాళీగా ఉంచడాన్ని తప్పుపట్టింది. ఆతిశీ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించారని బీజేపీ ఢిల్లీ శాఖ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ ఆరోపించారు. తన వ్యవహారశైలితో ఆమె సీఎం కార్యాలయాన్ని అవమానించారన్నారు. సీఎం ఆఫీసు డెస్కు లో రెండు కుర్చీలు వేయడం ద్వారా రాజ్యాంగాన్ని అగౌరవపర్చారని ఆరోపించారు. సీఎం ఆఫీసు గౌరవానికి భంగం కలిగించడమేగాక ఢిల్లీ ప్రజల మనోభావాలను కూడా కించపరిచేలా వ్యవహరించారంటూ ఆతిశీపై ధ్వజమెత్తారు.



## వారంలో ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌లో

**ఈ బుధవారం నుంచే కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో..**

**షెడ్యూల్ విడుదల చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్**

హైదరాబాద్: ప్రతీవారంలో ఇద్దరు మంత్రులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాల యమైన గాంధీ భవన్‌ను సందర్శించనున్నారు. ఈ మేరకు సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ షెడ్యూల్ విడుదల చేశారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పార్టీ కార్యకర్తలు, సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ప్రజలను గాంధీభవన్‌లో కలుస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రజల ఫిర్యాదులు, అర్జీలను ఆ రోజున తీసుకుంటారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆ షెడ్యూల్‌లో వివరించారు.

**మంత్రుల షెడ్యూల్ ఇలా...**

25 సెప్టెంబర్: దామోదర రాజనర్సింహ, 27 సెప్టెంబర్: శ్రీధర్‌బాబు, 2 అక్టోబర్: గాంధీ జయంతి (కార్యక్రమం లేదు), 4 అక్టోబర్ : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, 9 అక్టోబర్: పొన్నం ప్రభాకర్, 11 అక్టోబర్: సీతక్క, 16 అక్టోబర్: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, 18 అక్టోబర్: కొండా సురేఖ, 23 అక్టోబర్: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, 25 అక్టోబర్: జూపల్లి కృష్ణారావు, 30 అక్టోబర్: తుమ్మల నాగేశ్వరరావు

# తిరుమల లడ్డు కల్తీ అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా?

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



కరీంనగర్ జనసముద్రం న్యూస్: తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ జరగడం అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమలలో లడ్డు కల్తీ కావడం, దీనికి సంబంధించిన అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయని ఆరోపించారు.సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ వ్యవహారం జరగడం దుర్మార్గమైన చర్యగా దుయ్యబట్టారు. గతంలో టిటిడి పాలకమండలి సభ్యులుగా 24 మందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా 52 మందిని, నలుగురిని ఎక్స్ ఆఫీసియో మెంబర్లుగా నియమించారని చెప్పారు. ఇందులో ఎక్కువ శాతం కేంద్ర మంత్రులు, బిజెపి ముఖ్య మంత్రులు, బిజెపి నేతలు సిఫార్సు చేసిన వారిని నియమించారని ఆరోపించారు. లడ్డు తయారీకి ఉపయోగించే నెయ్యి, ఇతర సరుకుల కొనుగోలు ప్రక్రియ బోర్డు సభ్యులు పర్యవేక్షిస్తుంటారని, వారికి దానిపై పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. పర్యవేక్షణ లేకుండా కల్తీ వస్తువులతో లడ్డులు తయారు చేయడం దారుణమని పేర్కొన్నారు. టిటిడి బోర్డు మెంబర్లకు తెలియకుండా లడ్డు కల్తీ ఎలా జరిగిందో, దీనికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో అంటగాగిన విషయం ప్రజలందరికీ తెలుసు అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గత వైఎస్ఆర్సిపీ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. టీటీడీ పాలకమండలిలో బిజెపి వాళ్లే ఎక్కువ శాతం ఉన్నారని, నెయ్యి, ఇతర సరుకుల కొనుగోళ్లకు సంబంధించిన నిర్ణయాల్లో వీరిదే కీలక పాత్ర ఉంటుందని ఆరోపించారు. లడ్డు తయారీలో ఏమేం వాడుతున్నారో.. నాణ్యతగా తయారు చేస్తున్నారా.. లేదా.. పర్యవేక్షించాల్సిన బాధ్యత టిటిడి బోర్డు మెంబర్లకు ప్రధానంగా ఉంటుందని పేర్కొన్నారు. కనీసం దానిపై దృష్టి పెట్టకపోవడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. లడ్డు కల్తీ సంబంధించిన అపచారానికి బిజెపి పెద్దలు, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా.. అని ప్రశ్నించారు. లడ్డూల తయారీలో నాణ్యత ప్రమాణంలో పాటు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సింది ఉంటుందని పేర్కొన్నారు. ఆ సోయి అప్పటి అప్పటి వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం, బిజెపి పెద్దలకు లేకపోవడం వల్లే ఇలాంటి వ్యవహారం బయటకు వచ్చిందని తెలిపారు. భక్తుల ప్రజల మనోభావాలతో బిజెపి వాళ్లు ఆటలాడుకోవడం ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ లడ్డు కల్తీపై స్టేట్మెంట్లు ఇవ్వడం కాకుండా, ఈ వ్యవహారంపై విచారణ త్వరగా జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఆ సమయంలో బిజెపి తరఫున టీటీడీ పాలకవర్గ సభ్యులుగా వ్యవహరించిన వారిని పార్టీ నుంచి బహిష్కరించే బాధ్యత బండి సంజయ్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లడ్డు కల్తీ వ్యవహారంలో వారి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ఆరోపించారు. బండి సంజయ్ బిజెపి అధిష్టానంతో ఇలా చేయించే దమ్ము.. ఉందా అని ప్రశ్నించారు. దోషులను కఠినంగా శిక్షించేలా చూడాలని సూచించారు. లడ్డు కల్తీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే నిజా నిజాలు నిగ్గు తేల్చేందుకు కేంద్ర స్థాయిలో విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి దోషులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డూనూ చివరకు కల్తీ చేయడం నీచమైన చర్య అని మండిపడ్డారు. దేశంలోని ప్రముఖ ఆలయాల్లో ప్రముఖ ఆలయాల్లో లడ్డూలు, ప్రసాదం తయారీలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఘటన జరిగిన తర్వాత బాధపడడం కాకుండా, ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన అంశాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. తిరుమలలో లడ్డు కల్తీ లాంటి ఘటనలు ఇకముందు రాబోయే రోజుల్లో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం**



జనసముద్రం న్యూస్ కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతి, కే బాపూరావు లు డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, చానలల్లో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, నివేసిన స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే నివేశన స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాజు, చెట్ల శంకర్, రమణ, లావణ్య, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఖాజాఖాన్, లక్కం సురేష్ రమేష్ విజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, రవీందర్, నీల రాజు, కొమ్ము గణేష్, తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

**ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23మహబూబాబాద్ రూరల్ రెడ్యాల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ లో సామజిక అంశాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ తిరుపతి రావు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులకు నూతన చట్టాల గురించి, సైబర్ క్రైమ్, గంజాయి,తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు డిఎస్పీ చేతుల మీదుగా వాలీబాల్, క్రికెట్ కిట్స్, క్యారం బోర్డు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో సీఐ సరవయ్య, ఎస్. ఐ దీపిక, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## కామ్రేడ్ మాలోత్ ఆలా ఆశయ సాధనకై ఉద్యమిద్దాం కామ్రేడ్ మండల వెంకన్న పిలుపు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23 మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం రాజోలు గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యుడు, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, కొరవి మండల కార్యదర్శి కామ్రేడ్ మాలోత్ ఆలా ఆశయ సాధనకై ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఆలా సంతాప సభ పార్టీ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ సామ పాపయ్య అధ్యక్షతన కొరవి మండలం రాజోలు గ్రామ శివారు బాలు తండ గ్రామంలో నిర్వహించడం జరిగింది. సంతాప సభకు ముఖ్యఅతిథిగా కామ్రేడ్ మండల వెంకన్న పాల్గొని ప్రసంగిస్తూ 10-9-2024న రాత్రి 11 గంటలకు తుది శ్వాస విడిచాడు. కామ్రేడ్ ఆలా మరణం తన కుటుంబానికే కాక విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీవ్రమైన లోటు కామ్రేడ్ అలా 40 సంవత్సరాలుగా విప్లవ పార్టీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ లో కొనసాగుతున్నాడు. ప్రజల కష్టాలు, కడగండ్లు పోయి దోపిడీ, పీడన లేని సమసమాజం రావాలంటే విప్లవ మార్గమే సరైనదని నమ్మాడు, దానికోసం తన తుది శ్వాస వరకు పోరాడాడు. ప్రభుత్వం నుండి అనేక ఆటంకాలు, నిర్బంధాలు, బెదిరింపులు చేసిన లెక్కచేయలేదు. విప్లవ పార్టీని వీడలేదు, రాజోలు ప్రాంతంలో గుర్తింపు పొందిన నాయకునిగా ఎదిగాడు, తమ స్వార్ధ ప్రయోజనాల కోసం పూటకో పార్టీ మార్చే ఈ రోజులలో కామ్రేడ్ ఆలా ప్రజల కష్ట, సుఖాలలో భాగం పంచుకోవటం సాహసంతో కూడుకున్న ది, విప్లవ పార్టీ నిర్మాణానికి కట్టుబడి నిస్వార్థంగా పనిచేశాడు. పార్టీ ఆదేశాలు తూచ తప్పకుండా పాటించేవాడు. 2009 సంవత్సరంలో డోర్నకల్ నియోజకవర్గం నుండి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచాడు. పాలకవర్గ పార్టీలు వారి వైపు తిప్పు కోవడం కోసం పార్టీ మారితే నీకు పదవులు ఇస్తామని ఎన్ని ప్రలోబాల కు గురి చేసినప్పటికి వాటన్నిటిని తిరస్కరించాడు, వాటిని లెక్కచేయకుండా విప్లవ సిద్ధాంతాలను నమ్ముకున్నాడు. విప్లవ మార్గం లో కొనసాగాడు. తన మరణం వలన ఆ ప్రాంత ఉద్యమానికి సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి తీరని లోటు, ఆ ప్రాంత ప్రజలు పెద్ద దిక్కుని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు కామ్రేడ్ మాలోత్ ఆలా తను మరణించే నాటికి 60 సంవత్సరాల వయసు తనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆరు నెలల కాలంగా క్యాన్సర్ జబ్బు సోకడం వలన తీవ్ర అనారోగ్యంతో బాధపడ్డాడు. తనను బ్రతికించు కోవటానికి తీవ్రమైన ప్రయత్నాలు చేసినప్పటికీ ఆ ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. కామ్రేడ్ ఆలా కు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తుంది. తను లేని లోటును పూడ్చ లేనిది. తన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. కామ్రేడ్ ఆలా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేస్తున్నాం. కామ్రేడ్ ఆలా ఆశయా సాధన కోసం పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బండారి ఐలయ్య అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జి సద్గురు పార్టీ జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న మాట్లాడుతూ కామ్రేడ్ ఆలా ఆశయ సాధన కోసం పోరాడడ మే ఆయన కిచ్చే నిజమైన నివాళుల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు యాకయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ పార్టీ డివిజన్ నాయకులు కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య వివిధ పార్టీల నాయకులు తోట లాలయ్య పోతుల రామ్మూర్తి నామ సైదులు వీరన్న శంకర్ కుటుంబ సభ్యులు సురేష్ నరేష్ గణేష్ తో పాటు యాకయ్య అనిత రజిత కల్పన మునిత సునీత అల్లి యాకాంబ్రం దేవబంగి బిక్షం రవి కోబాల్ బాలు నాయక్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా కామ్రేడ్ ఆలా మారక విగ్రహాన్ని స్మారక విగ్రహాన్ని కామ్రేడ్ మండల వెంకన్న ఆవిష్కరించారు పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం జరిగిన సభకు ముందు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేయడం జరిగిందిసిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కురవి సబ్ డివిజన్ కమిటీ



## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి:: అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**- గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అధికారులు త్వరగా వాటి సమస్యను పరిష్కరించాలని అన్నారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్23

సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజావాణిలో రెవెన్యు 32, వ్యవసాయ శాఖ 09, మహబూబాబాద్ మునిసిపాలిటీ 11, గ్రామీనాభివృద్ధి 04 లతో పాటు వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన మొత్తం (133) దరఖాస్తులను ఆయా శాఖ అధికారులు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ ప్రజావాణీ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, అడిషనల్ డి.ఆర్.డి.ఎ జయశ్రీ, సూపరింటెంట్ మదన్ మోహన్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుని మృతికి సంతాపం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23

ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లిలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయునిగా( ఎస్ జి టి) విధులు నిర్వహిస్తున్న బొడ్డుపల్లి శంకర్ అనారోగ్య కారణం చేత మృతి చెందారు. వారి మృతికి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు మాట్లాడుతూ బొడ్డుపల్లి శంకర్ చాలా క్రమశిక్షణ గల ఉపాధ్యాయుడని అనునిత్యం పాఠశాలలో విద్యార్థులతో మమేకమై విద్యాబోధన చేసేవారని తెలిపారు. ఇలాంటి అంకిత భావం గల ఉపాధ్యాయుడు మరణించడం బ్రాహ్మణపల్లి పాఠశాల విద్యార్థులకు తీరని లోటని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.మౌనిక, మాడిశెట్టి.సూర్య ప్రకాష్, జి.పవన్ రాజ్, వి.శ్రీదేవి, బి. కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, బానోతు శంకర్, శివ, విద్యార్థులు, పాల్గొన్నారు.



## బస్టాండ్ లేక ఇబ్బందుల్లో ప్రయాణికులు

**ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తూ ప్రయాణాలు...పట్టించుకోని ప్రజాప్రతినిధులు**

జన సముద్రం న్యూస్, భీమారం: మంచిర్యాల చెన్నూర్ ప్రధాన రహదారి భీమారం గ్రామం నుండి ప్రధానరహదారి వెళ్ళుచున్నది సుమారుగా భీమారం మండలం లో11 గ్రామపంచాయతీలో ఉన్నాయి అలాగే బెల్లంపల్లి నియోజకవర్గం లోని పలు మండలాల నుండి ప్రజలు ప్రధాన పట్టణాలకు భీమారం నుండి ప్రయాణాలు చేస్తూ ఉంటారు కానీ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సుమారుగా రోజు వేల సంఖ్యలో ప్రజలు ప్రభుత్వ ప్రైవేటు వాహనాలలో ప్రయాణాలు సాగిస్తున్న కనీసం బస్టాండ్ లేకపోవడంతో వర్షాకాలంలో వర్షానికి ఎండాకాలంలో ఎండలకు ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు కాబట్టి ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే భీమారంలో బస్టాండ్ నిర్మించాలని ప్రజలు కోరుచున్నారు



## అభాగ్యులకు సాయమందించడం అభినందనీయం

**-లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23 మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రభుత్వ ఆస్పటల్ -రోగులకు భోజన ప్లేట్లు, పండ్లు పంపిణీ -ప్రభుత్వ ఆసుపత్రి ఆలన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు -అభాగ్యులకు సాయమందించడం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత నిందిస్తూ 12 సంవత్సరాలుగా సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని డాక్టర్ నాగేశ్వరరావు అన్నారు. ట్రస్ట్ 12వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వ్యవస్థాపకులు దరంసోత్ నారాయణ సింగ్ ఆసుపత్రిలో ఆలన రోగులకు భోజన ప్లేట్లు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 12 సంవత్సరాల నుండి అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి కృషి చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆలన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ అనిత మెడికల్ ఆఫీసర్, డాక్టర్ కందుల నాగరాజు, లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దరంసోత్ నారాయణ సింగ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు, సీనియర్ జర్నలిస్టు గౌర్రె చిట్టిబాబు, గాదె రుక్మారెడ్డి హైస్కూల్ కరస్పాండెంట్ కమ్మగాని కృష్ణమూర్తి, సంగీత దర్శకులు చుక్క శ్రీనివాస్, జీ సూర్య కిరణ్, భూక్యా రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యధాతథంగా ఉంచాలని.

## మహబూబాబాద్ తహసిల్దార్ కు వినతిపత్రం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేర్లు యధావిధిగా ఉంచాలని మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో డిటి పద్మావతికి వినతి పత్రం సమర్పించారు.భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు.పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, ఏ రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదు. దేశం గర్వించదగ్గ నాయకుడు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడు. స్వాతంత్రోద్య మంలో చురుకుగా పాల్గొని మహాత్మాగాంధీ. ప్రశంసలందుకున్నారు. హరిజనోద్ధరనే తన లక్ష్యంగా స్వీకరించి హరిజనులకు దేవాలయాల ప్రవేశానికై నిరాహారదీక్ష చేసి సమాజంలో వారి పట్ల ఉన్న వివక్షను రూపుమాపుటకు తీవ్రంగా కృషి చేసి వారి అభ్యున్నతికి పాటుపడ్డారు. ఆ మహనీయుడి జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలయానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు వారి పేరు పెట్టుకొని భావితరాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ వారికి సముచిత రీతిలో గౌరవించుకుంటున్నాము. తేది. 02. 08. 2024 వ తేదీన జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిస్ట్ పార్టీ కోరిక ను నెరవేర్చినవారైతే ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసిన వారైతారని కానీ మీరు పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీలు అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆర్యవైశ్యులు ఖండిస్తున్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయం.



అందులో ఎంతమాత్రము సందేహం లేదు. కాని ప్రతాపరెడ్డిని ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదు. సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం ఏదేని కొత్త ప్రాజెక్ట్కు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించాలని అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజెప్పే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరును యధాతథంగా ఉంచాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తరపున మీకు విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో వంగేటి అశోక్ కుమార్ .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రతాపని పాండురంగయ్య రాష్ట్ర కార్యదర్శి ,పొద్దుటూరు గౌరీ శంకర్. రాష్ట్ర ఉపాధ్యక్షులు,నాళ్ల నరసింహారావు. మాజీ జిల్లా అధ్యక్షులు,వేంశెట్టి కిషోర్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బోనగిరి గిరిధర్ గుప్తా. మండల అధ్యక్షులు, యిమ్మడి కృష్ణమూర్తి. పట్టణ అధ్యక్షులు, జంగాల సదాశివుడు, గెల్లి మురళి ప్రతాపని వెంకటేశ్వర్లు , సోమ శ్రీనివాస్,నాళ్ళ వేణుగోపాల్,బబ్బిలి శెట్టి శ్రీను,సోమనాగన్న,చల్ల రామ్మూర్తి, సోమ సుమతి, పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలని అనుచరుల విస్తృత ప్రచారం

**గ్రామగ్రామాన పట్టభద్రులకు ఎన్ రోల్ మెంట్ పై అవగాహన**

**మేము సైతం అంటూ ముందుకొస్తున్న యువ సైన్యాలు**

**మారుమూల గ్రామాలలో చాపకింద నీరులా ప్రచారాలు**





జనసముద్రం న్యూస్ కరీంనగర్: త్వరలో జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రధాన అనుచరులు, అభిమానులు గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సుమారు వంద మంది బృందాలుగా ఏర్పడి ఎమ్మెల్సీ పరిధిలోని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలలోని పట్టణాలతో పాటు మారుమూల ప్రాంతాలలో తిరుగుతూ నరేందర్ రెడ్డి పేరును విస్తరింపజేస్తూ చాపకింద నీరులా ప్రచారాలు చేపడుతున్నారు. పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించు కునే విధంగా అవగాహన కల్పిస్తూ ఎన్ రోల్ మెంట్ పత్రాలను అందజేస్తున్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడం కోసం నిరంతరం కృషి చేసే సత్తా కలిగిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మేధావులను, పట్టభద్రులను కోరుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రచారం ఊపందుకోగా మరో వైపు అతని అనుచరులు, అభిమానులు ప్రత్యర్థి అభ్యర్థులకు అంతుచిక్కని విధంగా ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. దాదాపు లక్ష మందికి పైగా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఎన్ రోల్ మెంట్ పత్రాలను అందించినట్లు తెలుస్తోంది. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించుకునేందుకు మేము సైతం అంటూ పని చేయడానికి యువ సైన్యాలు ముందుకు వస్తున్నాయి. దీంతో నాలుగు జిల్లాల్లో నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచారం జోరందుకుంటుంది.

# రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటాం

**రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో ఎక్కడ జరిగింది?**

**40% మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



జనసముద్రం హుజురాబాద్ ఆగస్టు 15:ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 49 వేల కోట్లకు గాను కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో మీటింగ్ పెట్టినప్పుడు రుణమాఫీ మొత్తం 49 వేల కోట్లు అవసరం ఉంటుందని చెప్పి తర్వాత తొండి చేసి రైతుల రుణమాఫీ విషయంలో 100శాతం రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేశాడని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 40,000 కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సమయంలో తొమ్మిది వేల కోట్లు తగ్గించి 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పారని, బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని చివరికి కేవలం 17,934 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. 31 వేల కోట్ల రుణమాఫీ 47 లక్షల మంది రైతులకు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో 7500 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశామని చెప్పారని అన్నారు. అసలు ఈ ప్రభుత్వం రైతులతో ఎందుకు ఆడుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. రైతు రుణమాఫీ పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల



చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ 40శాతం మంది రైతులకు మాత్రమే చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని వెంటనే షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని, ఇంకా కొన్ని రోజులు అయితే పంటలు కోతలు కూడా పూర్తవుతాయని అన్నారు. రైతు భరోసా విషయంలో కూడా ప్రభుత్వం రెండు ఎకరాలు మూడెకరాల అంటూ మాట్లాడుతుందని, రైతులందరికీ షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. రైతు భరోసా రుణమాఫీ పూర్తి చేయని యెడల కాంగ్రెస్ నాయకులను మొదలు పెట్టుకొని ముఖ్యమంత్రి వరకు బయట తిరగనివ్వమని హెచ్చరించారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బందు పైలెట్ ప్రాజెక్టును హుజురాబాద్ లో 18 వేల కుటుంబాలకు అందించారని, దీంట్లో రెండో విడత 50వేల నుంచి మొదలుకొని ఐదు లక్షల వరకు సుమారు 5 వేల కుటుంబాలకు రావలసి ఉందని వారందరికీ అకౌంట్లో డబ్బులు జమ అయి కూడా ఉన్నాయని తెలిపారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి వారికి రెండో విడత దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండో విడత వెంటనే ఇవ్వకుంటే దళితులందరితో కలిసి కలెక్టరేట్ ముట్టడించడంతో పాటు కాంగ్రెస్ నాయకులను ఊళ్లలో తిరగనివ్వమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్, కరీంనగర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్లు గందె రాధిక శ్రీనివాస్, తక్కలపల్లి రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# టీటీడీ ప్రసాదం లడ్డు కలుషితం చేసి అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## గోశాలను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన ఆవు నెయ్యి తో చేయాలి

జన సముద్రం జిల్లా ప్రతినిధి: శ్రీ రాం నగర్ లో ఉన్న గోవిందా క్షేత్రం దేవాలయం నందు, హిందూ బంధువులు, తిరుమల లోఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారికీ నిత్యం జరుగు కైంకర్యాలలో లడ్డు ప్రసాదం అతి ముఖ్యమైనది, ఇట్టి ప్రసాద తయారీలో, స్వచ్ఛమైన నేతిని వాడకుండా, గొడ్డు మాంసం తో మరియు చేపల నుండి తీసిన తైలం తో, నెయ్యిని తయారు చేసి, అట్టి నెయ్యితో లడ్డు ప్రసాదాలను తయారు చేసి స్వామి వారికీ, మరియు భక్తుల కు, గత ప్రభుత్వం, మరియు గత పాలక మండలి, ఘోర తప్పిదం చేసినది,ఇట్టి ఘోర తప్పిదానికి భక్తులను మన్నించి క్షమించాలని, ఈ తప్పిదానికి కారకులు అయినటువంటి, గత పాలక మండ లిని ,గత ప్రభుత్వాన్ని శిక్షించాలని కోరుతూ, రాబోవు రోజులలో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఉండలంటే టీటీడీ బోర్డ్ తరుపుననే గోశాలను ఏర్పాటు చేసి దేశియా గోవులను పెంచి పోషిస్తే, ఆ గోవుల ద్వార వచ్చిన పాలను నెయ్యి ని స్వామి వారి సేవలకు వినియోగిస్తే చాలా బాగుంటుంది అని, భక్తులు అన్నారు, ఇట్టి కార్యక్రమం లో పాల్గొన ఆర్యవైశ్య సంఘం భువనగిరి అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు పసుపునూరి నాగభూషణం , మున్సిపల్ చైర్మన్



పోతంశెట్టి వెంకటేశ్వర్లు , పొద్దటూరి నాగేందర్ కూరెళ్ల జనార్దన్ సోమా రామకృష్ణ , సతీష్, రాజేష్, భారతీయ జనతా పార్టీ నాయకులు చందా మహేందర్ గుప్తా ,వాసవి క్లబ్ భువనగిరి సభ్యులు ఆకుల రమేష్, చీకటిమల్ల రాములు,పాలకుర్తి వేణుమాధవ్, రాచమళ్ళ రమేష్, నువ్వుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# చెరువు శిఖం భూమి ఉన్నదా లేదా



జనసముద్రం దినపత్రిక ప్రతినిధి దాసరి శ్రీనివాస్, సెప్టెంబర్ 23, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని రేచిని గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్తచెరువు కబ్జాకు గురైం దని రేచిని గ్రామానికి చెందిన భామనపల్లి ఆనంద్ సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఆనంద్ మాట్లాడు తూ రేచిని గ్రామంలోని కొత్తచెరువు 446 సర్వేనెంబర్ లో 22.93 ఎకరాల చెరువు భూమి ఉంది. ఈ చెరువు కింద ఆయకట్టు 56 ఎకరాలు సాగవుతున్నదని చెరువులో నీరు నిల్వ ఉండడం వలన మత్స్య సంపదకు వ్యవసాయ భూములకు ఎలాంటి ఆటంకం లేకుండా నీరు అందుతున్నది.కొత్తచెరువు కబ్జా కావడం వలన మత్స్య సంపదకు వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. ఎఫ్ టి ఎల్ ల్యాండ్ లో అనుమతులు లేకుండా అక్రమంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి.

**– అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డీసీపీకి వినతిపత్రం**

జనసముద్రం జిల్లా ప్రతినిధీ–

భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) రాజేష్ చంద్ర గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈనెల 21వ తేదీన అంబేద్కర్ విగ్రహం ను దుండగులు ధ్వంసం చేసి కుడి చేయి విరగ్గొట్టడం జరిగింది.దేశంలో రోజు రోజుకు దళితుల పట్ల వివక్ష పెరిగిపోతున్నదని, జాతీయ నాయకుల పట్ల కులగజ్జితో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.కావున అట్టి సంఘటనకు భాద్యులైన వారిని తక్షనమే గుర్తించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.వినతిపత్రం అందజేసిన వారిలో బట్టు రామచంద్రయ్య బర్రె జహంగీర్ సిర్పంగా శివలింగం ఇటుకల దేవేందర్ మాదిగ కొల్లూరి హరీష్ కర్తల శ్రీనివాస్ నాగరం శంకర్ దుబ్బ రామకృష్ణ మాదిగ సోమరపు శంకర్ వంగురి స్వామి పెరుమల్ల అమరెందర్ శాపక భిక్షపతి సిర్పంగి మహేష్ ఏర్పుల రమేష్ కొండమడుగు స్వామి తదితరులుపాల్గొన్నారు



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బిబినగర్ మండలం పి.ఎ.సి.ఎస్ బీబీనగర్ జైనపల్లి డైరెక్టర్ శ్రీమతి కొంగల అండాలు ఆకస్మిక మరణానికి చింతిస్తూ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోఅండాలు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిడి సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్ రాజేష్ బాబు,డైరెక్టర్లు మాజీ గ్రామ సర్పంచ్,,గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు




# రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక అయిన స్లేట్ హై స్కూల్ విద్యార్థులు

## ఖానాపూర్ నియోజకవర్గం

(జన సముద్రం న్యూస్)సెప్టెంబర్ 23

జన్నారం పట్టణంలోని స్లేట్ స్కూల్ విద్యార్థి.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో మంచిర్యాల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో సత్తా చాటిన స్లేట్ స్కూల్ విద్యార్థులు. తేదీ 21 సెప్టెంబర్ 2024 మంచిర్యాల జిల్లాలోని హైటెక్ సిటీ మంచిర్యాల క్లబ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీలో స్లేట్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు.అండర్ 17 బాలుర విభాగంలో రాధే శ్యామ్ మరియు అండర్ 14 బాలికల విభాగంలో శ్రీకృతి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అవడం జరిగింది.అలాగే జోనల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి కి అండర్ 17 బాలుర విభాగంలో రాధే శ్యామ్ ఎంపిక అవడం జరిగిందని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ శ్రీ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి గారు తెలపడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు మరియు రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను స్లేట్ హై స్కూల్ డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి ప్రిన్సిపాల్ శిరిన్ ఖాన్, పి.ఈ.టి లు సంతోష్, యం.నగేష్ జ్యోష్న మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# పి.డి.ఎస్.యు 50 వసంతాల సభ పోస్టర్ల ఆవిష్కరణ

## విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23 మహబూబాబాద్ పట్టణ పరిధిలో పి.డి.ఎస్.యు అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా పి.డి.ఎస్.యు 50 వసంతాల సభ పోస్టర్లను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు పూర్వ, ప్రస్తుత నాయకుల చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పి. డి. ఎస్. యు రాష్ట్ర అధ్యక్షులు బోనగిరి మధు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ పూర్వ నాయకులు బలస్తి రమేష్ మాట్లాడుతూ 1974 సంవత్సరంలో పి.డి.ఎస్. యూ ఏర్పడిందని, గత 50 సంవత్సరాల కాలంలో విద్య రంగ సమస్యలపై, శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం, విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుందన్నారు. 50 ఏళ్ల ఉద్యమంలో జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,కొలా శంకర్, చేరాలు లాంటి ఎందరో విద్యార్థి రత్నాలు తమ ప్రాణాలను బిగిపిడికిలి జెండా కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించరని అన్నారు. పోరాట వారసత్వాన్ని కొనసాగించా లని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 4న, హైదరబాద్ లో ఠాగూర్ ఆడిటోరియం, ఉస్మానియా యూనివర్సిటీలో అక్టోబర్ 24న జరిగే పి.డి.ఎస్.యూ అర్ధ శతాభోత్సవ సభను పూర్వ, ప్రస్తుత పి.డి.ఎస్.యూ కార్యకర్తలు జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పిడిఎస్ యు 50 ఏళ్ల ఆవిర్భావం సందర్భంగా అర్ధ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ ప్రస్తుత మాజీ పిడిఎస్యు నాయకుల ఆధ్వర్యంలో పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, మాజీ పిడిఎస్యు నాయకులు చుంచు శ్రీశైలం, కొమ్మిర వెంకన్న, సూర్యం, మండల వెంకన్న, రాకేష్, శ్రీశైలం, మహేందర్, మనోజ్, నాగరాజు, మహేష్, లింగ్యా, విజయ్ తదితరులు పాల్గొన్నారు. మాదారపు నాగరాజు. పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు

# తోటకూర దొంగిలించినప్పుడే దేవాలయ అధికారులు తగు చర్యలు తీసుకొని ఉంటే భద్రాచలం రామాలయానికి ఈ ఆపదలు తప్పేవి.

జనసముద్రం సెప్టెంబర్ 23 బ్యూరో చీఫ్ టి .జి ఎ.పి శ్రీరామ భక్తి లో భక్తాంజనేయ సామానుడు రామాలయ నిర్మాత భక్త రామదాసు గారు నిర్మించిన భద్రాచలం రామాలయంలో గత కొంతకాలంగా అపచారములు జరుగుతున్న సంగతి ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు తెలిసిన విషయమే,అపచారములు జరుగుతున్న సంగతి తెలిసినప్పటికీ తగు చర్యలు తీసుకోకపోవడం దేవాదాయ శాఖఅధికారుల డొల్లతనాన్ని తెలియజేస్తోంది.ఆదర్శ దంపతులైన సీతారాముల కళ్యాణాన్ని లక్ష్మీనారాయణ కళ్యాణంగా మార్చినప్పుడైనా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకున్నట్లయితే రామాలయంలో జరుగుతున్న అపచారాలకు అప్పుడే పులిస్టాప్ పడి ఉండేది. తాము చేస్తున్న అపచారాలను అడ్డుకునే శక్తి ఉన్నతాధికారులకు లేని విధంగా పైవారి అండతోవ్యూహాలు రూపొందించుకుంటున్న స్వార్థపరులు బరితెగించి ఇప్పటికీ రామనారాయణ కళ్యాణాన్ని జరిపిస్తూనే ఉన్నారు. చివరికి ఖగోళయాత్ర పేరుతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి పై అన్ని హక్కులు మావే అనే రీతిలో స్వార్థపరులు ప్రవర్తిస్తుంటే, ఏమీ చేయలేని దిక్కుమాలిన స్థితిలో చూస్తున్న అధికారులు భద్రాచలం రామాలయానికి పేటెంట్ హక్కులు తీసుకోవలసిన పరిస్థితికి చేరుకున్నారని భక్తులు భావిస్తుండగా, తోటకూర దొంగిలించినప్పుడే అధికారులుతగు చర్యలు తీసు కొని ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితులు ఉండేవి కావని మేధావులు అభిప్రాయపడుతున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానంలో మహా ప్రసాదం లడ్డూ విషయం లో జరిగిన అపచారం తోప్రపంచంలో భక్తులందరూ ఆందోళనతో ఆవేదనచెందుతున్నారు. ఇందుకుస్పందించినతిరుమల తిరుపతి



దేవస్థానం, ఎ.పీప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టిన సంగతి అందరికీ తెలిసిం దే,భద్రాచలం రామాలయంలో సీతారాముల కళ్యాణం లో రామనారాయణ కళ్యాణ పేరుతో ఆదర్శ దంపతులకు అపచారం జరుగుతుంటే. రాష్ట్ర ప్రభుత్వం, భద్రాచలం దేవస్థానం మీనమేషాలు లెక్కిస్తూతగు చర్యలు తీసుకోక పోవడంతో భక్తులు ఆవేదన చెందుతున్నారు. జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్.



## ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం ఎన్నికలు

## ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం నూతన ఎన్నిక.

జన సముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ 2024-2026 సంవత్సరం ఎన్నికలు వాసవి నిత్యాన్నదాన సత్రం సురేంద్రపురి యాదగిరిగుట్టలో ఎన్నికల ప్రక్రియ జరిగింది ఎన్నికల అధికారులుగా మహాసభ నాయకులు ఆగిరి వెంకటేష్, సరాబు లక్ష్మణ్ హాజరు అయ్యారు 10 గంటల నుండి 11 గంటల వరకు ఎన్నికల ప్రక్రియలో సింగిల్ నామినేషన్ బీబీనగర్ వాస్తవ్యులు మల్ల గారి శ్రీనివాస్ అధ్యక్షునిగా ఒకే ఒక నామినేషన్ వేయడం వలన 2024 2026 సంవత్సరపు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా మల్ల శ్రీనివాస్ ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, బిజీగా సంతోష్ కుమార్, అయితే రాములు, నోముల నవీన్ మహాసభ నాయకులు పాల్గొన్నారు



## మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్ కమిటీ షా బజార్ ఆధ్వర్యంలో 12వ క్యాంప్ బ్లడ్ డొనేషన్ మరియు హిజమా క్యాంప్ నిర్వహించారు.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 23 జనసముద్రం న్యూస్.

ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగారాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గురునాథ్ రెడ్డి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారికి మిలాత్ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రక్త దానం ప్రాణ దానంతో సమానమని, అత్యవసర సమయాల్లో ధాతలు ఇచ్చే రక్తం ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ రషీద్ సాబ్, మాజీ ఉప సర్పంచ్ ఎస్ ఎం గౌసన్, మధుసూదన్ యాదవ్, ఆఫీస్ కరీం అప్రఫీ, యూసుఫ్ సబ్, ముక్తార్ అహ్మద్ సిద్ధిఖి, అన్వర్ హుస్సేన్, కొడంగల్ నయుం, ఆసిఫ్ ఖాన్, మిలాద్ కమిటీ సభ్యులు షైక్ రుమాన్, ఏం ఏ రహీం, సమీరుద్దీన్ ఏం డి సిరాజ్, సమీర్, ఆమెరుద్దీన్,ముక్తదీర్, ఫసీర్, ఇర్ఫాన్, రసూల్ ఖాన్ రియాసత్ అలీ, ఫెరోజ్, వాజీద్, జావీద్, కరీం, డాక్టర్ షోహెబ్ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

జన సముద్రం న్యూస్ ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివ నగర్ మండలం ఉత్తునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొప్పాజీవాడి ప్రభాకర్ అనారోగ్యం కారణంతో హైదరాబాద్ లో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసి సోమవారం రోజు ఉదయం వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలను తెలుసుకొని సంబంధిత డాక్టర్లక తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించి అతనికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

## జైపూర్ మండలంలో మళ్లీ మొదలైన ఇసుక అక్రమ రవాణా - షాడో ఎమ్మెల్యేలుగా స్థానిక నాయకుల చలామణి



జనసముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ మండలంలో కొందరు అధికార పార్టీ నాయకులు షాడో ఎమ్మెల్యేలుగాఅవతారం ఎత్తిమండలంలోని ఇందారం కిష్టాపూర్ వేలాల గోదావరి నది నుండి రాత్రి పగలు అని తేడా లేకుండా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు వీరికి ప్రభుత్వ అధికారులు అండదండలు అందిస్తున్నారు కిష్టాపూర్ గ్రామం లో ఇసుక అక్రమ రవాణా అడ్డుకున్న గ్రామస్తులను షాడో ఎమ్మెల్యేగా పేరుగాంచిన మండల కాంగ్రెస్ నాయకుడు తన అధికార బలంతో మండలంలోని ప్రభుత్వ అధికారి చేత వారిని బెదిరించడం జరిగింది. కాగా ఎమ్మెల్యే గారు మండలం జరుగుతున్న అక్రమాలపై జిల్లా స్థాయి అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించాలని జైపూర్ మండల ప్రజలు కోరుతున్నారు




## ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం విరాళాలు సేకరించిన తెలంగాణ కళాకారులు

## తెలంగాణ ఉద్యమ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 23

సోమవారం రోజునా మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం తెలంగాణ ఉద్యమ పోరాట కళాకారులు మంచిర్యాల్ పట్టణ షాపులలో దుకాణాలలో విరాళాలు సేకరించారు వాటిని తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల కమిటి ద్వారా ముఖ్యమంత్రికి అందించినట్లు నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కొండుకూరు రాజు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం పనిచేసిన తమను ఆదుకోవాలని ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ప్రభుత్వాన్ని కోరారు ఖమ్మం ముప్పు బాధితులకు సహాయం కోసం కళాకారులు మంచిర్యాల జిల్లా కేంద్రంలోవిరాళ చేపట్టారు తెలంగాణ రాష్ట్ర సాధనలో గజ్జ కట్టి ఊరూరా తిరిగాము నమ్ముకున్న కళాధర ముప్పు బాధితుల సహాయం కోసం విరాళా సేకరణ చేస్తున్న మణి తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారి కోరారు విరాళా నిధులను ఉద్యమ నిరుద్యోగ కళాకారులు రాష్ట్ర కమిటీ ద్వారా ముఖ్యమంత్రికి అందించినట్లు కళాకారులు తెలిపారు ఈ వీరాల సేకరణలో మంచిర్యాల జిల్లా ఇంచార్జి కుండుకూరి రాజు, ఆవునూరు సత్తయ్య, మైలారం దుర్గేష్, కట్ల సత్యనారాయణ, గూడ రాజేందర్, తోటపల్లి రాజేశ్వరి, మహిళా యువసేన, శారద, రాజేశ్వరి, రమేష్,చొప్పదండి కిషన్ ,తదితరులు పాల్గొన్నారు



## మీసేవ యూనియన్ నూతన సభ్యుల ఎన్నికను

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23 మహబూబాబాద్ లోని అనంతాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహిం%ఎ%చారు. మహబూబాబాద్ జిల్లా చరిత్రలో తొలిసారిగా 100కు పైగా మీసేవ సెంటర్ల సభ్యులందరూ కలిసికట్టుగా భవిష్యత్తులో తమ సమస్యలపై ప్రజలకు అందించవలసిన సేవలపై తమ యూనియన్ నీ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో కలిసికట్టుగా ఒకరికొకరు సహకరించుకుంటూ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను యూనియన్ ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తామని యూనియన్ సభ్యులు తెలిపారు..యూనియన్ సభ్యుల ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ జిల్లా మీసేవ గౌరవ అధ్యక్షులిగా శ్రీనివాస చారి ,పిన్ని రాము,జిల్లా అధ్యక్షుడిగా దేశబోయిన అనిల్ కుమార్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. .ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకొని స్వామి వారి సన్నిధిలో పూజలు నిర్వహించారు.

## పటాన్చెరు రేషన్ డీలర్స్ బహిరంగ సభలు జయప్రదం చేయండి

## రేషన్ డీలర్ అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య

జనసముద్రం జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల హక్కుల కొరకై రాష్ట్ర అధ్యక్షులు నాకోటి రాజు గారి ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల హక్కుల సాధన హక్కుల సాధనకై జరుగుతున్న బహిరంగ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలగల రాజయ్య గారి ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా లోని 17 మండలాల రేషన్ డీలర్లు సమావేశానికి వెళుతున్నాము ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ జిల్లా కోశాధికారి ఉమా దర్శన్%న% రెడ్డి భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు.



## తెలుగు విద్యాలయం కు పొట్టి శ్రీరాములు పేరు మార్చుటకు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆర్యవైశ్య మహాసభ వికారాబాద్ జిల్లా తరఫున కలెక్టర్ గారికి వినపత్రం ఇవ్వడం జరిగింది.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 23 జనసముద్రం న్యూస్.

భాషా ప్రతిపదిక రాష్ట్రాల ఏర్పాటు కోసం 56 రోజులు దీక్ష చేసి తెలంగాణ ఆంధ్ర కలిపి తెలుగు రాష్ట్రంలో ఏర్పాటు చేయుటకు కృషి చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు గారు. ఆయనకు గతంలోతెలుగు విశ్వవిద్యాలయంకు. శ్రీ పొట్టి శ్రీరాములు పేరు పెట్టడం జరిగింది. అలాంటి ఆదర్శవంతమైన నాయకుల పేర్లను పెట్టడం శుభకర గ్రామం. కానీ ఈనాడు కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్ మీటింగ్లో పొట్టి శ్రీరాములు గారి పేరును మార్చుతూ నిర్ణయం తీసుకోవడానికి ఆర్యవైశ్య మహాసభ కారప్ప జిల్లా తీవ్రంగా ఖండిస్తుంది. తెలంగాణ సమాజం కోసం ఎంతోమంది ఎనలేని సేవలు చేశారువారి సేవలను గుర్తించడం కోసం ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు తీసుకుని వచ్చి వాటికి వాళ్ల పేర్లు పెడితే బాగుంటుంది అని సూచిస్తున్నాం. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును మార్చినట్లయితేఆర్యవైశ్యుల కోపాగ్నికి ప్రభుత్వం గూర్కాక తప్పదని హెచ్చరిస్తున్నాం. వెంటనే మీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి తీసుకొని పక్షంలో పరిణమలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్త.



## జన్నారంలో సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించరు.

(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 23 జన్నారం మండలం పొన్కల్ గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సెప్టెంబర్ 23న బ్లాక్ డే పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక వర్గ హక్కులను స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చిందని కే బుచ్చయ్య సిఐటియు సీనియర్ నాయకులు వివరించారు. కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది. కార్మికుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే ఈ లేబర్ కోడులను నిరసిస్తూ ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ సిఐటియు సమక్షంలో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలి. కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు నిర్ణయించాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి వివో ఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలి. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలి. ఈపీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడాన్ని ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ని రద్దు చేయాలి. బొగ్గు బ్లాకులను వేలం వెయ్యడాన్ని నిలుపుదల చేయాలి. సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలి. ఈపిఎస్ పెన్షన్దారులకు కనీస పెన్షన్ రూ 9 వేలకు తగ్గకుండా చెల్లించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ అంబటి లక్ష్మణ్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షులు చేపూరి లక్ష్మి, వెంకవ్వ, లక్ష్మి, ముతవ్వ, లావణ్య, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘ నాయకులు మోదం పెల్లి అచ్చన్న, రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.




## రక్త పరీక్షల నిర్వహణ..సిడిపిఓ ఆర్.మమత ఆదేశానుసారం

### పోషణ మాసంలో భాగంగా..

### పి హెచ్ సి వైద్యాధికారి నిపుణ్..

### ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలాకుమారి ఆధ్వర్యంలో..

జన సముద్రం న్యూస్, మిర్యాలగూడ, సెప్టెంబర్ 23:పోషణ మాసంలో భాగంగా కిషోర్ బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత , రక్త హీనత వలన కలిగే నష్టాలు గురించి వివరిస్తూ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సిడిపిఓ ఆర్. మమత ఆదేశానుసారం సూపర్వైజర్ లీలా కుమారి ఆధ్వర్యంలో ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ పరిధిలోని అశోక్ నగర్ లో తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల,కళాశాల యందు కిషోరబాలికలకు.... ప్రకాష్ నగర్ పిహెచ్ సి వైద్యాధికారి నిపుణ్ రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్క బాలిక చదువు పై దృష్టిపెట్టి ఉన్నతస్థాయికి ఎదగాలని, మంచి భవిష్యత్తును అందుకోవాలని, సీజన్లో లభించే పండ్లు, ఆకుకూరలు, బెల్లం, నువ్వులు,చిరుధాన్యలు కిషోరబాలికలు తీసుకోవాల్సిందిగా లీలా కుమారి అవగాహన కల్పించారు. మంచి ఆహారం తీసుకొని మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని వైద్యా అధికారి నిపుణ్ తెలిపారు. పోషణమాసం షెడ్యూల్ ఎన్ హెచ్ టి ఎస్ , పోషణట్రాకర్ డేటా, ఎస్ ఏ ఎం , ఎం ఏ ఎం, తక్కువ బరువున్న వాళ్లని ఫాలో అప్ చేయడం, ఎదుగుదల పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లీలాకుమారి, వైద్యాధికారి నిపుణ్,అంగన్వాడీ టీచర్లు గీత, విజయలక్ష్మి, జ్యోతి, లతీఫసుల్తానా, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి, ఏఎన్ఎం సిస్టర్ నాగమణి, ఆశవర్కర్ రాణి పాల్గొన్నారు.

## కాలనీలలో దోమల మందు స్ప్రే :- జన్నారం



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్, ఆగస్టు 23

జన్నారం పట్టణంలోని పలు కాలనీలలో దోమల నివారణకు పొన్కల్ గ్రామ పంచాయతీ కార్మికులు దోమల నివారణ మందును స్ప్రే చేయించారు. ఇటీవల కోసం భారీ వర్షాలకు జన్నారం పట్టణంలోని పలు కాలనీలో దోమల బెడద పెరిగింది. దీంతో ఆయా కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు పొన్కల్ గ్రామపంచాయతీ ఈవో రాహుల్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సోమవారం సాయంత్రం పట్టణంలోని శ్రీలంక కాలనీ తదితర కాలనీలలో ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణ మందును స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.




## మహిళల్లో చైతన్యం కోసమే ఇందిరా ఫెలోషిప్:ఆత్రం సుగుణక్క

### (ఖానాపూర్ నియోజకవర్గం)

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23

మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు.ఇందిరా ఫెలో షిప్ ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశంగా సోమవారం మావల మండల కేంద్రంలో ఫెలో షిప్ మెంబర్స్కి బూట్ క్యాంప్ వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్బంగా సుగుణక్క మాట్లాడుతూ శక్తి అభియాన్లో భాగంగా ఉమెన్ ఎంప వరింగ్, ట్రాన్స్ఫర్మింగ్ పాలిటిక్స్ అనే లక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ అనే ఒక సంస్థని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సంస్థ లక్ష్యం.. గ్రామీణ, పట్టణ, నగరాల్లో ఉన్న అన్ని వర్గాల మహిళలను ఎంపిక చేసుకుని వారికి ఇందిరా ఫెలోషిప్ పేరు మీద ఆర్థిక సహకారం అందించడం, రాజకీయాల్లో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశంగా సంస్థ పనిచేస్తోందని తెలిపారు.ఈ బూట్ క్యాంప్ సమావేశాల్లో మేధావులు,వ్యాపారవేత్తలు, డాక్టర్స్, సాంకేతిక నిపుణులు, సామాజిక, రాజకీయ నేతలతో, నేటి సమాజంలో ప్రత్యేకంగా భారత రాజకీయాల్లో మహిళల పాత్ర, వాళ్ళు ఎదుర్కొంటున్న సవాళ్లు,భవిష్యత్తు రాజకీయ అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫెల్లోషిప్ తెలంగాణ కోఆర్డినేట్ శివలాల్ నేతికల్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్, పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, సీనియర్ నాయకురాలు నళిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి న్యాయ మహా అభియాన్ పై అవగాహన:- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామంలో ఉన్న కొలాం, తోటి కులస్తులకు ప్రధానమంత్రి జాతీయ ఆదివాసి న్యాయ మహా అభియాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం మంచిర్యాల్ ఏ టి డి ఓ పురుషోత్తం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూఆధార్ కార్డు అప్లై చేయడం పీఎం జన్ ధన్ బ్యాంకు ఎకౌంటు తీయడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు . హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతరాజుపేట గ్రామ సభకు, ప్రజలు సమస్యలు తీర్చడానికివస్తున్న..."ముక్కారూపానంద రెడ్డి"... "ఎమ్మెల్యే అరవ శ్రీధర్"

### ఎన్డీఏ ప్రభుత్వ నాయకులు, ప్రజలు కొరకు, ప్రజలు కోసం.. పనిచేయుటలో, వీళ్లకు ఎవరు చాటిరారు...!! అంటున్న ప్రజలు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 23 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట మేజర్ పంచాయితీ... అయినటువంటి సెకండ్ ఎంపీటీసీ పరిధిలో, సీఎం చంద్రబాబు నాయుడు వంద రోజులు పనితీరు యొక్క వివరాలను వివరిస్తూ. రేపు జరగబోయే అనంతరాజుపేట గ్రామసభ యొక్క వివరాలను, వివరిస్తూ ప్రజలకు తెలియజేసినటువంటి అనంతరాజుపేట ఎంపీటీసీ టు సచివాలయం సిబ్బంది.. అంగన్వాడి సిబ్బంది మరియు తెలుగుదేశం లీడర్ ముప్పాల శంకర్ రాజు, సంగరాజు దశరథ రాజు, ముప్పాళ్ళ రాజశేఖర్ రాజు, పాల్గొనడం జరిగినది... అదేవిధంగా వెంగమ రాజు పోడు లోని తెలుగుదేశం లీడర్ సుబ్బరామరాజు, కారింపల్లి మురళి రాజు, మొదలగున వారు పాల్గొనడం జరిగినది.. నారాయణరాజు పోడు ఎస్సీ కాలనీ, అరుంధతివాడ, కలేసెట్లు ఎస్టి కాలని, రామయపాలెం ఎస్టి కాలనీ, మిట్టమిందపల్లి, లక్ష్మీనగరు, ఫారం యానాద కాలనీ, మరియు ఎంపిటిసి టు పరిధిలో పాల్గొనడం జరిగినది.. రేపు అనంతరాజుపేటలో జరుగుతున్న తెలుగుదేశం గవర్నమెంట్ వందరోజుల గ్రామ సభకు అందరూ హాజరు కావాలని.. మీ సమస్యలు మీ వార్డ్ నెంబర్లోఉన సమస్యలు, మీ కాలనీ సమస్యలు. ఎంపీటీసీ పరిధిలోని సమస్యలు. ఇంటి స్థలాలు విషయంలోనూ. మరియు భూముల విషయంలోనూ పింఛన్ల విషయంలోనూ ఆధార్ కార్డుల విషయంలోనూ గవర్నమెంట్ కి సంబంధించిన ఏ సమస్య ఉన్నా అర్జీ రూపంలో మీరు గ్రామ సభకు వచ్చి విన్నవించుకోవాల్సిందిగా ప్రజలకు తెలియజేయడమైనది.. అంటూ సచివాలయం సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఇంటింటి వద్ద తిరుగుతూ వాళ్లకు చెప్పడం జరిగినది అంటూ తెలియజేశారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

### ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ

### నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

### ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రామాపురం, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 23

రాయచోటి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామాపురం మండలంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా దర్బార్ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాలలో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొని నానా ఇబ్బందులకు గురయ్యారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అని పండుగ వాతావరణంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు కష్టాలు భరించలేక కూటమి ప్రభుత్వానికి భారతదేశంలోనే ఏ పార్టీకి దక్కనన్ని 161 స్థానాలను ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో కేవలం వంద రోజులలోనే వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల మన్ననలు పొందడం జరిగిందన్నారు. గతంలో ముష్టి వేసినట్లు అరకొర పెన్షన్లను అవ్వ తాతలకు అందించి పెన్షన్ దారులను ఇబ్బంది పెట్టడం జరిగిందని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకేసారి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి ప్రతినెల 1వ తేదీనే నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన ఇవ్వడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ వరదబాధితులకు గతంలో ఎవరు చేయని విధంగా సహాయ కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఒక్కరి మన్ననలు పొందడం జరిగిందన్నారు. 74 సంవత్సరాల వయసుగల ముఖ్యమంత్రివర్యులు 12 రోజులు బస్సులోనే ప్రయాణించి వరద బాధితులకు సహాయం చేయడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురిచేయడం జరిగిందన్నారు. గతంలో ప్రజలు బాత్ రూములు కట్టుకోవడానికి కూడా ఇసుక దొరికే పరిస్థితులు లేవని నేడు అడిగిన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, తంబళ్లపల్లె, పీలేరు, నియోజకవర్గాలలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు తమకు సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శు భ సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చున్నారు. జిల్లాలో అర్హులందరికీ ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇసుక సమస్య లేకుండా రీచ్ ల ద్వారా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, ఆర్డీవో రంగస్వామి, డిపిఓ ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి



రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 23 .బ్లాక్ డే నిరసన లో కార్మిక రైతు నేతలు కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని కార్మిక రైతు సంఘాల నేతలు సిఐటీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామా%శీ%జులు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 23 సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద బ్లాక్ డే సందర్భంగా కార్మికులను కట్టు బానిసరిగా మార్చేటువంటి విధానాలను రద్దు చేయాలని ప్లకార్డులు చేతబట్టి నిరసనలతో ధ్వజమెత్తారు అదేవిధంగా వ్యవసాయ రంగంలో మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతు పొలంలో రైతే కూలిగాపని చేసే పరిస్థితి తీసుకొచ్చి కార్పొరేట్ వ్యవసాయానికి రెడ్ కార్పెట్ పరుస్తూ తద్వారా అధిక ధరలతో ఆహార భద్రత సమస్యకు కారణమవుతున్నదని విమర్శించారు.మరోవైపు ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేట్ చేస్తూ వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ లకు మంగళ%శీ% పాల్పడుతున్నదని ఆరోపించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలన్నారు. మత తత్వ కార్పొరేటీకరణ వలన దేశం లో అసమానతలు పెరిగి నిత్యం ఘర్షణలతో సాంఘిక భద్రత ఉండదన్నారు. మహిళల మీద నిత్యం దాడుల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోలేక పోతున్న నేపథ్యం లో జరుగుతున్న బ్లాక్ డే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెంప పెట్టు లాగా భావించాలని ప్రజనీకాన్ని కోరారు. కార్మికులు రైతులు ప్రజల మీద నిత్యం భారాలు వేస్తూ కార్పొరేట్ సంక్షేమం కొరకు పనిచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు రద్దు చేసేంతవరకు నిరవధిక పోరాటాలు వివిధ రూపాలలో చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రైతు నాయకులు ఈశ్వరయ్య జనకయ్య కార్మిక నాయకులు మాధవయ్య ఆంజనేయులు రమేష్ వాసు లు పాల్గొన్నారు.

## చిట్లూరు హరిజనవాడలో మంత్రి చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం



రామాపురం, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,23రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో రామాపురం మండలం, చిట్లూరు మాలపల్లెలో గ్రామస్తుల కోరిక మేరకు మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగింది.సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రామాపురం మండలం, చిట్లూరు మాలపల్లెలో నూతనంగా వేసిన బోరు, మోటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... చిట్లూరు మాలపల్లెలో నీటి ఎద్దడి అధికంగా ఉండడంతో ఆ గ్రామ ప్రజలు నాన ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రజల కోరిక మేరకు నూతన బోరు, మోటారు బిగించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. గ్రామంలో నీటి సమస్య పరిష్కారం కావడం వల్ల చిట్లూరు మాలపల్లె గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందు చూకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు.

# సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,23 చిన్నమండ మండలం, బోరెడ్డిగారిపల్లెలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు.

రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని గ్రామాలలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గం రూపురేఖలు మార్చి మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

# ప్రతి మారుమూల గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు

## సిమెంటు రోడ్డును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రామాపురం, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,23 రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామాపురం మండలంలోని బండపల్లి టోల్ ప్లాజా నుంచి శ్రీ మహావిష్ణువు దేవస్థానం వరకు నిర్మించిన సిమెంట్ రోడ్డును రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రతి మారుమూల గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నాన ఇబ్బందులు ఎదుర్కొనే వారిని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.

నియోజకవర్గంలోని ప్రజలు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చినట్లయితే వాటిని పరిశీలించి సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# పసుపులేటి బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ తాహి సేవ ఏడవ రోజు కార్యక్రమం.



జనసముద్రం న్యూస్ మాచర్ల రూరల్ సెప్టెంబర్ 23. సోమవారం రోజు స్వచ్ఛతాహి సేవ ఏడవ రోజు కార్యక్రమం తాళ్లపల్లి గ్రామ సర్పంచి పసుపులేటి బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో తాళ్లపల్లి లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పంచాయతీ సెక్రటరీ వెంకట రామయ్య, మరియు సంఘమిత్ర రీఛార్జ్ ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారి మేనేజర్ M కోటేశ్వరరావు, మరియు ఎలిమెంటరీ స్కూల్ టీచర్స్, మరియు గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రోడ్లు శుభ్రపరచుకోవటం, మరియు గ్రామ ప్రజలుకు, స్కూల్ విద్యార్థులకు ప్లాస్టిక్ గురించి వివరణ ఇవ్వటం జరిగింది.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ..శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి





**- గర్భిణీ మహిళలకు ఇబ్బంది కలగవద్దు..**

**- పేషంట్స్ కు అందుబాటులో ఉండాలి..**

జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, సెప్టెంబర్ 23: శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి పేషెంట్స్ తో మాట్లాడారు.

అనంతరం సిబ్బందిని కలిసి ఉదయాన్నే ఓపి ఉండటం వలనదూరప్రాంతాల నుంచి వచ్చి వేచి ఉంటారని, కావున సిబ్బంది సమయ పాలన పాటించాలని,10 గంటల వరకు ప్రతిఒక్కరూ అందుబాటులో ఉంటూ వారికి త్వరగా వైద్యం అందేలా చూడాలని అన్నారు.

ముఖ్యంగా హాస్పిటల్స్ కి వచ్చిన గర్భిణీ మహిళలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని వారిని ఎక్కువ సమయం వెయిటింగ్ చేయించకూడదని సూచించారు .

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డును అపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.



కొడంగల్ మండల్ సెప్టెంబర్ 23 జనసముద్రం న్యూస్. వికారాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి తలారి శేఖర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డును అపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతో పవిత్రంగా భావించే లడ్డును ఆ పవిత్రం చేసిన వారిపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజా దర్బార్లో అక్కచెల్లెమ్మలకు చీర, సారె

రామాపురం జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 23: మండలంలో జరిగినటువంటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకుమారి అర్జీలు ఇవ్వడానికి వచ్చినటువంటి అక్క చెల్లెమ్మలకు, అక్కడే ఒక గ్యాలరీలో అంగన్వాడి వాళ్ళు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో చీర సారె పెట్టి పంపివ్వడంతో ఆ మహిళలు మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య శిబిరం.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రం న్యూస్ మాచర్ల. సెప్టెంబర్ 23. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో, పట్టణ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ, దయానందిన జీవితంలో పరిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో పారిశుద్ధ్య కార్మికులు, డాక్టర్ల సేవలు మరువలేనివి అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కృషి అమోఘమని అన్నారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని పదులపరుచుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు వేతనాల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శిబిరం నిర్వాహకులను ఎమ్మెల్యే జూలకంటి అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు, తెలుగుదేశం నాయకులు మద్దిగప్పు చిన్న వెంకటరామిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, డాక్టర్లు ఉదయభాను, కె.పి. చారి, రేవతి రాణి, దినేష్, మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీ ఎన్నికలో ఘర్షణ పడితే కఠిన చర్యలు:

## మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా



విజయపురిసౌత్: జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 23 : స్థానిక శ్రీ కనక దుర్గా ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా అన్నారు.సోమవారం విజయపురిసౌత్ లోని మత్యకారుల సొసైటీ కార్యాలయం వద్ద మత్యకారులతో ఆయన సమావేశం అయ్యారు.సోమవారం నిర్వహించాల్సిన మత్యకారుల సొసైటీ ఎన్నిక అనివార్య కారణాలతో వాయిదా పడిందని అన్నారు.మరలా ఎన్నిక నిర్వహించే సమయాన్ని జిల్లా మత్యశాఖ అధికారులు నిర్ణయిస్తారని చెప్పారు.మత్యకారులు ఘర్షణలకు తావులేకుండా ప్రశాంతంగా మెలగాలని సూచించారు.ఎవరైనా వివాదాలు సృష్టించి గొడవలకు దిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సీఐ వెంట విజయపురిసౌత్ ఎస్ ఐ షేక్ మహమ్మద్ షఫీ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తిరుమలను అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, సెప్టెంబర్ 23, ఏలూరుజిల్లాకొయ్యలగూడెంమండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో ఈరోజు ఉదయం ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘల దేవి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో తయారుచేసే లడ్డు ప్రసాదంలో కల్తీ జరగటం యావత్తు 5 కోట్ల ఆంధ్రులను కలచివేసిందని దానికి కారకులైన వారిని ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘల దేవి అన్నారు సోమవారం కొయ్యలగూడెం లోనీ ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం ఇ లవేల్పు అయినటువంటి ఏడుకొండలు వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు అందించే లడ్డు ప్రసాదంలో కల్తీ జరగడం జంతు కళేబారాలు మరియు కల్తీ నెయ్యి లడ్డూలో కలవడం జరిగిందని తెలిసిన వెంటనే తన మనసు ఎంతో మనోవేదనకు గురైందని అందుకు నిరసనగా మండల వ్యాప్తంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో మరియు హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు తిరుమల తిరుపతి పవిత్రతను మంట కలిపి అపవిత్రం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఆమె అన్నారు దేవస్థానం పాలకమండలని పూర్తిగా ప్రక్షాళన చేసి పాలకమండలి పదవులను హిందువులకే కేటాయించాలని అన్యమతస్తులను ఆలయ ప్రాంగణంలోనికి అనుమతించకూడదని ఆమె ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు రానున్న రోజుల్లో ఆలయంలో బందోబస్తును మరింత పటిష్టం చేయాలని ఆమె కోరినట్టు తెలిపారు ఈ విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి తాను స్వయంగా ప్రత్యేకంగా లేఖను అందజేస్తానని ఆమె తెలిపారు

# పుల్లల చెరువు నూతన ఎస్సై గా సంపత్ కుమార్.




జనసముద్రం న్యూస్, సెప్టెం బర్ 23 పుల్లల చెరువు. మండల పోలీస్ స్టేషన్ కు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఎల్.సంపత్ కుమార్ ను ఉన్నతాధికారులు నియమించారు.ఈయన డిస్ట్రిక్ట్ విఆర్ నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు.ఇటీవల ఇక్కడికి ఎస్సై గా నియమించిన రాజేష్ ను వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు.నూతన ఎస్సై సంపత్ కుమార్ సోమవారం పదవీ భాధ్యత లను చేపట్టారు. నూతన ఎస్సై కి సిబ్బంది స్వాగతం పలికారు.

# రక్తహీనత లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి :

## మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి.



జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 23. రక్తహీనత లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. సోమవారం రెంటచింతల మండల పరిధిలోని పసర్లపాడు గ్రామంలో పోషకమాసోత్సవాలకార్యక్రమంనిర్వహించారు.

ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన చిన్నారులకు జీవితాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇస్తున్న పోషక విలువల కలిగిన కిట్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన మందులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

# బెల్లంకొండ వారి పాలెం లో " ఇది మంచి ప్రభుత్వం" విజయపురిసౌత్:



జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 23 : మాచర్ల మండలం బెల్లంకొండ వారి పాలెం,చెంచుకాలనీ గ్రామాల్లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని టీడీపి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.

నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం టీడీపీ నాయకుడు చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చారన్నారు.ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నాయకత్వం లో మాచర్ల నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో గోపినాయక్,చిరుమామిళ్ల శ్రీను,హనుమంతరావు,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,కొల్లూరి వెంకట్రామయ్య,దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో అండర్ 14 మరియు అండర్ 17 బాల, బాలికల అథ్లెటిక్ పోటీలు ప్రారంభం.



జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 23. మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండల స్థాయి స్కూల్ గేమ్స్ భాగంగా, సోమవారం సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మాచర్ల నందు అండర్ 14 , మరియు అండర్ 17 బాలల, మరియు బాలికలకు అథ్లెటిక్ పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెయింట్ ఆన్స్ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ తుమ్మ సుజాత హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు పాఠ్యాంశంలో భాగం కావాలన్నారు. క్రీడలతో దేహదారుఢ్యం మానసిక ఉల్లాసం కలుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్, పి. ఎక్స్మాస్ జాన్, కంభంపాడు పి.ఈ.టీ. కర్తయ్య, సెయింట్ ఆన్స్ పి.ఈ.టీ. మత్తే కుమార్, లింగం, పవన్, రామారావు, నాగవేణి, మాధురి, మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతి మెడలో మరో మణిహారం

## అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో ఏటుజెడ్ ఎక్సోటిక్ పార్కు ప్రారంభం




చిట్వేలి జనసముద్రం సెప్టెంబర్ 23 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి ప్రాంతానికి చెందిన ఆనాల నరసింహులు కుమారుడు సునీల్ మరియు తిరుపతి వాస్తవ్యులైన హర్ష ఇద్దరి భాగస్వామ్యంతో తిరుపతి ప్రజలకు తిరుపతిలో ఎన్నడూ లేని విధంగా అన్ని రకాల సదుపాయాలతో రెస్టారెంట్ తో పాటు ఏ టు జెడ్ పార్క్ ను ఓపెన్ చేయడం జరిగింది ఎంతోమంది దేశ విదేశాల నుంచి తిరుపతికి వస్తుంటారు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను దర్శించుకున్న తరువాత అలాంటి యాత్రికలకు అపురూపమైన అద్భుతమైన స్వాగతం పలుకుతూ ఏ టు జెడ్ ఎక్సోటిక్ పార్కు స్వాగతం ఇస్తుంది అక్కడ వెళ్లిన యాత్రికులు కానీ సందర్శించే వ్యక్తులు గాని అద్భుతమైన అనుభూతికి లోనవుతారు ప్రతి జంతువుని తన చేతితో దానిని టచ్ చేసి అద్భుతమైన ఆనందానికి లోనవ్వడం అక్కడ ప్రత్యేకత అని చెప్పవచ్చు ఎక్కడో విదేశాలకు వెళ్లి చూడగలిగే జంతువులు పక్షులు ఇక్కడ పార్కులో దర్శనమిస్తాయి విద్యార్థులకు నిజంగా ఇది ఒక విజ్ఞాన గని లాగా ఉపయోగపడుతుంది అనడంలో సందేహమే లేదు హర్ష, సునీల్ మాట్లాడుతూ డబ్బు సంపాదించడం ముఖ్యం కాదు ప్రజలకు తిరుమలకు వచ్చే యాత్రికులకు అద్భుతమైన అహ్లాధాకరమైన వాతావరణాన్ని కల్పించాలని తమ వంతు ప్రయత్నం చేశామని వారు తెలియజేశారు

# పాముకాటుకు గురై చికిత్స పొందుతున్న కార్యకర్త కి పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు



జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23 ( పామిడి రూరల్ ) అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త పోతుల మద్దిలేటి పాము కాటుకు గురై అనంతపురం పావని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా టి డి పి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించి తన ఆరోగ్య, యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స గురించి డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ సిబ్బంది ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో టి డి పి సీనియర్ కార్యకర్తలు, ఈశ్వరయ్య, పెద్దిరెడ్డి, పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమం విజయవంతం కూటమి ప్రభుత్వం నికి, వెల్లువెత్తిన ప్రజానీకం.

### పుల్లంపేట మండలన్ని అభివృద్ధి చేస్తానంటున్న.ముక్కా రూపానందరెడ్డి,, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 23 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం టౌన్ లో నేడు సోమవారం మూడవ రోజు " ఇది మంచి ప్రభుత్వం " అనే కార్యక్రమానికి అతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు పాల్గొని టీడీపీ పార్టీ స్థాపీకుడు స్వర్గీయ నందమూరి తారక రామరావు చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

ముక్కా రూపానందరెడ్డి మాట్లాడుతు.. పుల్లంపేట మండల ప్రజలు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గెలుపుకు ఎంతగానో కృషి చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.అలాగే పుల్లంపేట పంచాయతీ లో బైపాస్ మరియు టౌన్ లో RTC బస్సు సెల్టార్ లు,, రోడ్ వెడల్పు చేసి సీసీ రోడ్లు,,నూతన శితరాంపేట బ్రిడ్జి,, డిగ్రీ కళాశాల,, మురికి కాలువను శుభ్రం చేసి పంటకాలువలకు నీళ్లు ఇచ్చే విధంగా తయారు చేస్తానని నిండు సభలో హామీ ఇచ్చారు.

టీడీపీ పార్టీ ప్రభుత్వం చేసిన మంచి ప్రజలకు ఇది మంచి ప్రభుత్వం అని చెప్పడమే కాక వారి




సమస్యలు విని పరిష్కరించేందుకు ప్రజా వేదికగా దోహదపడుతుందన్నారు.

రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతు.. వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన పథకాలు వివరిస్తూ, ప్రజల దగ్గర అర్జీలు తీసుకొని సంబంధితఅధికారులతో మాట్లాడి, కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది మరియు పుల్లంపేట మండలలోని వెలుగు డిపార్ట్మెంట్లో

టి బలిజపల్లి అరుంధతి వాడకు చెందిన ఇందుకూరి మణెమ్మ వి.వో.ఏ. గా పనిచేసి ఆకస్మిక మరణం చెందడం వల్ల తోటి వి.వో. ఏ లు అందరూ తన వంతు సహాయంగా దాదాపు 90,000 చెక్కును ఇన్చార్జి,ఎమ్మెల్యే, యువ నాయకుడు,, ముక్కా వికాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

అందులకు ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారి అందరిని అభినందిస్తూ తన వంతు సహాయంగా 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చేస్తానని ప్రకటిస్తూ, వారి యొక్క కుటుంబానికి అండగా నిలిచి, తన యొక్క గొప్పతనాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో... డేర్ అండ్ డైనమిక్ యూత్ లీడర్ ముక్కా సాయి వికాష్ రెడ్డి,, యస్ఐ మోహనకుమార్ గౌడ్,, ప్రభుత్వ అధికారులు, ప్రజలు, ఎన్డీఏ కొట్టుమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుడివాడ ప్రభుత్వ హాస్పిటల్లో సఫాయి మిత్రా సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- వివిధ శాఖల్లోని పారిశుద్ధ్య కార్మికులకు అక్టోబర్ రెండో తేదీ వరకు.....అందనున్న ప్రత్యేక వైద్య పరీక్షలు**

**- సమాజ ఉన్నతిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎనలేనిది: ఎమ్మెల్యే రాము**

**- సమాజ ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతు, పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు.**

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.23.

గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సఫాయి మిత్ర సురక్ష వైద్య శిబిరాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. శిబిరంలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని వివిధ



ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులుపాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరిసరాల పరిశుభ్రతకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో..... కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సఫాయి మిత్రా సురక్ష వైద్య పరీక్షల శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే రాము అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పారిశుధ్య కార్మికులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు.

అక్టోబర్ రెండో తేదీ వరకు హాస్పటల్లో సఫాయి మిత్రా సురక్ష వైద్య శిబిరం కొనసాగుతుందని హాస్పటల్ సుపరిండెంటెంట్ ఇందిరా దేవి తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పేద్దు శ్రీకాంత్, యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమయ్య, గుడివాడ బిజెపి అధ్యక్షుడు యర్రపోతూ అర్జున్, జిల్లా నాయకులు సూర్య లక్ష్మీనారాయణ గాంధీ, గుడివాడ ఎండిఓ ఏవి రమణ, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పలు విభాగాలు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు గుడివాడ గౌతమ్ విద్యాసంస్థలు 25 లక్షల విరాళం....ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి.... సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేసిన.... విద్యాసంస్థల చైర్మన్ కొసరాజు అవినాష్





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.
సెప్టెంబర్.23.

గుడివాడ అభివృద్ధికి మరో 20 లక్షల చెక్కును ఎమ్మెల్యే రాముకు అందించిన అవినాష్

విద్యా వేత్త అవినాష్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

గుడివాడ అభివృద్ధికి విద్యావంతులు.... స్థితి మంతులు ముందుకు వస్తే వారందరికీ వారధిగా పనిచేస్తా: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ప్రకృతి విపత్తు సంభవించి కష్టాల్లో ఉన్న ప్రజల సహాయార్థం కూటమినేతలు మరియు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేస్తున్న సహాయానికి ఏపీ సీఎం చంద్రబాబు సంతృప్తిగా ఉన్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.

గుడివాడకు చెందిన గౌతమ్ విద్యాసంస్థల చైర్మన్ కొసరాజు అవినాష్ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు 25 లక్షల చెక్కును ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి.... క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబుకు సోమవారం సాయంత్రం అందజేశారు.

అంతకుముందు గుడివాడ అభివృద్ధికి 20 లక్షల చెక్కును ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అవినాష్ అందజేశారు.

ఈ సందర్భంగా నందివాడ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రజలకు సహాయ కార్యక్రమాలు అందించినందుకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..... కొసరాజు అవినాష్ ను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు.

అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ......విద్యావేత్త అవినాష్ వరద బాధితుల సహాయార్థం 25 లక్షలు, గుడివాడ పట్టణంలోని పార్కుల అభివృద్ధికి మరో 20 లక్షలు సహాయం అందించడం అభినందనీయమన్నారు. కష్టకాలంలో ప్రజలకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిలో.... అవినాష్ లాంటి దాతలు.... పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.

అతి త్వరలో గుడివాడ అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలనుకునే స్థితి మంతులు.... విద్యావంతులకు తాను వారధిగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

గుడివాడలో గౌతమ్ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి 20 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా.... తమను ఆదరించిన గుడివాడకు ఏదైనా చేయాలన్న ఆలోచనతో..... విజన్ ఉన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేస్తున్న మంచి పనుల్లో భాగస్వామ్యం కావాలనే తలంపుతో పట్టణ అభివృద్ధి 20 లక్షల చెక్కు ఇచ్చానని కొసరాజు అవినాష్ అన్నారు.

గుడివాడ టిడిపి నాయకులు కొల్లి పెదబాబు, చేవూరు జగన్ మోహన్ రావు, సీఎం చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పధకాలు రావాలి, టి డి పి యమ్ యల్ ఏ గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23
( పామిడి రూరల్ )

అనంతపురం జిల్లా, పామిడి మండలం, కత్రిమల గ్రామం నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్న గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం, పామిడి మండలం, కత్రిమల గ్రామం నందు మాజీ మార్కెట్ యార్డ్ ప్రభాకర్ చౌదరి, ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టి 100 రోజులు అయినా సందర్బంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో గుమ్మనూరు జయరాం, టి డి పి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం మరియు ప్రభుత్వ పథకాలను అందరికీ అందించేలా చర్యలు తీసుకోవడం గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ,మరియు తెలుగుదేశం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిరిమల ప్రభాకర్, మాజీ ఎంపీపీ నారాయణస్వామి,



గౌస్ పీరా,బొల్లు శ్రీనివాస్ రెడ్డి బొమ్మ మోహన్, సుంకప్ప సంజీవ్ కుమార్ నాలుగో వార్డు రవి, బీజేపీ, నాయకులు యువమోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, పూజారి లక్ష్మీదేవి, అంజి నాయక్ జనసేన నాయకులు ధనుంజయ, ప్రధాన కార్యదర్శి షేక్షవాలి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది, మరియు కత్రిమల గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిటికీ "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం చేపట్టిన టి డి పి సీనియర్ కార్యకర్తలు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23 ( పామిడి )

అనంతపురం జిల్లా, పామిడి పట్టణం, గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పామిడి పట్టణం ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం ఈ కార్యక్రమం పి. కొండాపురం నందు టిడిపి కార్యకర్తలు, ఒకటో వార్డునందు ఈ కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్లి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో టి డి పి సీనియర్ కార్యకర్తలు రామాంజనేయులు పి. శ్రీరాములు, కే సురేష్, కే రామాంజనేయులు, శ్రీనివాసులు, బాలరాజు, రాజు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శ్రీ బాలాజీ విద్యానికేతన్ హై స్కూల్, సయ్యద్ రెహ్నుమా బేగం, విన్నపం



రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,23

నాన్ స్టాప్ బస్సులు గువ్వలచెరువు లో ఆపాలని కోరుతూ రామాపురం మండలం,గువ్వలచెరువు గ్రామంలో ఇంతక ముందు నాన్-స్టాప్ బస్సులు ఆపేవి కానీ గత కొన్ని సంవత్సరాలనుండి APSRTC వారు గువ్వలచెరువులో వున్న నాన్-స్టాప్ బస్ స్టేజి ని తీసివేసినారు,అప్పటి నుండి కడప,రాయచోటి కి వెళ్ళే ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు, ఈ సమస్య పై గ్రామస్తులు అనేక సార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది. కానీ ఎవ్వరూ పట్టించుకోలేదు, ఇక్కడ గువ్వలచెరువు బస్టాండ్ నుండి దాదాపు 3 పంచాయతీల( గువ్వలచెరువు,కసిరెడ్డిగారిపల్లి,గువ్వలచెరువు) ప్రజలు ఇక్కడి నుండే రవాణా సౌకర్యాన్ని ఉపయోగించుకుంటున్నారు.

ఇక్కడి పల్లెల ప్రజలే కాదు బయటనుండి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులు కడప,రాయచోటి నుండి ఇక్కడికి ఉద్యోగ నిమిత్తం ఇక్కడికి ప్రతిరోజూ వస్తారు. కావున వీరందరి రవాణా సౌకర్యం నాన్-స్టాప్ బస్సులతో చాలా సులబతరం అవుతుంది. కావున ఈ సమస్యను ప్రజా సమస్యగా పరిగణించి వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించి గువ్వలచెరువులో ఇంతకు ముందు లాగా నాన్-స్టాప్ బస్ స్టేజి ని పెట్టవలసిందిగా కోరుకుంటున్నాను.

## కూరగాయల పెంపకం పై విద్యార్థులకు అవగాహన






జనసముద్రం సెప్టెంబర్ 23: డిండి:-

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు సోమవారం అచ్చంపేట మండలం పరిధిలోని హాజిపూర్ లో గల వన నర్సరీ లో మిర్చి టమాటో వంకాయ పెంపకం పై వృత్తివిద్యా అధ్యాపకులు బయ్య సందీప్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పంటలను ఎలా పండిస్తారు అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.ఇలాంటి వృత్తి విద్య కోర్సుని అందించిన సర్వ శిక్ష అభియాన్ మరియు స్కిల్ ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ వారికి విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరిశీలనలో ఉపాధ్యాయులు విజయ్, చెన్నయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి విశేష కృషి

### పొలం పిలుస్తోంది పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




రామాపురం,
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 23

వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

సోమవారం రామాపురం మండలంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" ప్రజాదర్బార్ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోందిపోస్టర్ను మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... రైతుల సంక్షేమమే తమ ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం మరియు బుధవారాలు ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 8:30 నుంచి 10:00 గంటల వరకు వ్యవసాయ క్షేత్ర సందర్శన, 10:00 నుంచి 12:00 గంటల వరకు గ్రామ సభ, అలాగే మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు గ్రామసభ నాలుగు నుంచి 5:30 గంటల వరకు వ్యవసాయ క్షేత్ర సందర్శన చేయడం జరుగుతుందని రైతులు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను వ్యవసాయ అధికారులకు తెలియజేసి నూతన వ్యవసాయ పద్ధతులను పాటించి రైతులు అభివృద్ధి చెందాలన్నారు.

## ఓబులవారిపల్లి మండల టిడిపి యువ ముస్లిం నాయకులు అక్బర్ అన్నదానం



రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 23.

ఓబుల వారి పల్లి మండలం ప్రధాన కూడలి మర్రిచెట్టు సమీపంలోని అక్బర్ చికెన్ సెంటర్%ఊ% అక్బర్ షామియానా సప్లయర్స్ యజమాని ఓబులవారిపల్లె మండల టిడిపి యువ ముస్లిం నాయకులు అక్బర్ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమమునందు వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు అద్భుత అన్న దానం జరిపించారు. వారి చేతులు మీదుగా అందరికీ వడ్డించి మానవత్వం చాటుకున్నారు. సేవాభావముతో ఇలాగే ఎవరైనా పుట్టినరోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా రాజకీయాలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా దాన గుణముతో అన్నదానం జరిపించ దలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. నిత్యావసర సరుకుల రూపేనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:9703105755, 9014184279, 9030068619, 8501005384.

## కేంద్ర ప్రభుత్వం 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 23,
పల్నాడు జిల్లా, నర్సరావుపేట.




పట్టణంలోని చిత్రాలయ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా, వారి హక్కులు హరించేటువంటి, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నేడు ఆందోళన కార్యక్రమాల పిలుపునివ్వడంలో భాగంగా నేడు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, ఏఐటీయూసీ నాయకులు బ్రహ్మయ్య, నాగేశ్వరావు, కదీప్, హుస్సేన్, ఎస్.కె చిన్న జాన్ సైదా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్, ఎస్ కే సిలార్, బోసు పొలం నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ , పీకేఎస్ నాయకులు కొండలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా మున్నూరు సంఘం బాధ్యులుగా కాశేట్టి లక్ష్మణ్



(ఖానాపూర్ నియోజకవర్గం)జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23,
మున్నూరు కాపు సంఘం నిర్మల్ జిల్లా బాధ్యులు గా మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, బాదం పెల్లి గ్రామానికి చెందిన కాసేట్టి లక్ష్మన్ నియామకమయ్యారు. సోమవారం రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యత నిర్వహిస్తున్న వారిని నిర్మల్ జిల్లా బాధ్యులుగా నియమకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఈనెల 19 నుండి అమలులోకి రాగలదని తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వులు జారీ అయ్యేవరకు నిర్మల్ జిల్లా బాధ్యులుగా కాసెట్టి లక్ష్మణ్ కొనసాగునున్నారు. జన్నారం నిర్మల్ జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా ఇన్చార్జి గా బాదంపెల్లి గ్రామానికి చెందిన ప్రస్తుత మున్నూర్ కాపు సంఘం జన్నారం మండల అధ్యక్షుడుగా కొనసాగుతున్న కాశెట్టి లక్ష్మన్ ను నిర్మల్ జిల్లా ఇన్చార్జి గా నియమిస్తూ మున్నూరు కాపు సంఘం అఫేక్స్ కాన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తం రావు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర అప్లెక్స్ కౌన్సిల్ ఇచ్చి ఆదేశాలను అమలుపరుస్తూ, నిర్మల్ జిల్లా మున్నూరు కాపు సంఘం పరిస్థితిని ఎప్పటికప్పుడు అప్లెక్స్ కౌన్సిల్ కు తెలియపరచనున్నారు. ఈ నియమక పత్రాన్ని మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కన్వీనర్ కూటం పురుషోత్తం రావు ఉత్తర్యులు, మున్నూరు కాపు సంఘం నిర్మల్ జిల్లా బాధ్యులుగా కొనసాగుతున్న కాశిట్టి లక్ష్మణ్ కు జారీ చేశారు.

# పవిత్ర లడ్డును అపవిత్రం చేసిన దోషులకు ఉరిశిక్ష వేయాలి




వెల్దండ,సెప్టెంబర్,24(జనసముద్రం న్యూస్)
తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రమైన లడ్డులో కల్తీ నెయ్యిని వాడి శ్రీవారికి నివేదించే పవిత్ర లడ్డూను కల్తీ లడ్డుగా చేసిన పాలకులను పాలుపంచుకున్న దొంగలను వెంటనే శిక్షించాలని ఈ కల్తీ నెయ్యిలో పాలుపంచుకున్న ఎంత స్థాయి వారిని అయినా ఉరి తీయాలని వెల్దండ పోలీస్ స్టేషన్లో మరియు స్థానిక ఎమ్మార్వో ని కురుమిద్దె యాదగిరి ఫిర్యాదు ఇచ్చి కోరారు,యాదగిరి మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రపంచంలోనే పేరుగాంచిన పుణ్యక్షేత్రం,శ్రీ నారాయణుని నిలయం దీనిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఎవరైతే ఈ అపచారానికి పాల్పడ్డరో వారిని కఠినంగా శిక్ష విధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్,విష్ణు, రమేష్, రామకృష్ణ,గెలవయ్య, పాండు,వెంకటేష్,శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆనందు,అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఆక్రమణదారులకు నోటీసులివ్వాలని ఇరిగేషన్ లేఖ

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: సెప్టెంబర్ 23: మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల పెద్ద చెరువులో ఆక్రమణకు గురైన ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ ల పట్టాదారులకు త్వరలోనే నోటీసులు జారీ అవుతాయని ఇరిగేషన్ ఏ ఈ గౌతమ్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ ఈ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 13 జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు చెరువు ఆక్రమణ పై అందిన ఫిర్యాదుల మేరకు ఎఫ్ టీ ఎల్ పరిధిని గుర్తించాలని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు ఆదేశాలిచ్చారన్నారు. ఈ నెల 21 న ఇరిగేషన్ శాఖ నుంచి తహసీల్దార్ కు కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువు ఎఫ్ టీ ఎల్ పరిధిలోకి వస్తున్నటువంటి పలు సర్వే నంబర్స్ పట్టాదారులకు నోటీసులు జారీ చేయాలని లేఖలో కోరడం జరిగిందన్నారు. ఇరిగేషన్ శాఖ గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఈ కింది సర్వే నంబర్లను తహసీల్దార్ కు నివేదించింది.కింది సర్వే నంబర్స్ 340,339,338,337,336,335,334,295,296,302 ,303,304,305,306,307,308,309,310,311,31 2,313,314,315,317,318,5,7,8,10,11,20,24,2 5,26,27,330,331,332,320 పట్టాదారులకు నోటీసులు జారీ చేయాలని తహసీల్దార్ దిలీప్ కుమార్ ను ఇరిగేషన్ శాఖ లేఖ లో పేర్కొంది. కాగా, దీనిపై తహసీల్దార్ దిలీప్ కుమార్ ను వివరణ కోరగా, ఇంతవరకు ఇరిగేషన్ శాఖ నుంచి ఎలాంటి లేఖ అధికారికంగా తమకు అందలేదని, అందిన వెంటనే నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.

# జన్నారం మండల ప్రజలకు సిటిజన్స్ కి యువతకు ఆహ్వానం
## బీసీ తెలంగాణ రాష్ట్ర జాగృతి ప్రధాన కార్యదర్శి: మామిడి విజయ్



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 23
జన్నారం మండల పకృతి పర్యావరణ జీవవైవిద్య కమిటీ
అతి త్వరలో ఏర్పాటు కమిటీ ఉద్దేశం లక్ష్యములు, జన్నారం మండల పర్యావరణ పకృతి జీవ జంతువులు పక్షులు సరిస్రూపములు నీటి కుంటలు కాలువలు చెరువుల పరిరక్షణ కమిటీ తాటి ఈత వేప అల్లనేరేడు మునగ నిమ్మ గింజలు జామ అనేక పండ్ల మొక్కల విత్తనాల సేకరణ మూగజీవాల పట్ల ఆదరణ చిట్టడవుల పెంపకం జీవవైవిద్యాన్ని పెంపొందించడం పకృతి భూతాపాన్ని సేంద్రియంగా కాపాడడం మరెన్నో లక్షల కోసం ఈ కమిటీ ముందుకు వెళు తుంది,
కమిటీ ఏర్పాటు నిర్ణయం అతి త్వరలో నిర్ణయించడం జరుగుతుంది. అందరూ ఆహ్వానితులే పకృతి ప్రేమికులు రిటైర్డ్ ఉద్యోగాస్తులు యువత ప్రజలు సీనియర్ సిటిజన్స్ అనేక స్వచ్ఛంద సంస్థల మరియు పర్యావరణ దృక్పథం కలిగిన సామాజికవేతల పర్యావరణ వేత్తల సలహాలతో ముందుకు వెళ్లడం జరుగుతుంది, కమిటీలో భాగస్వామ్యంగా ముందుకు వెళ్లడం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 6302306731 పర్యావరణవేత్త మామిడి విజయ్

# ప్రజావాణి ఫిర్యాదు



వెల్దండ,సెప్టెంబర్, 24(జనసముద్రం న్యూస్ )
ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండలకేంద్రంలోనీఆర్టీసీ బస్టాండ్ లోని మూత్రశాలలను వెంటనే మహిళా కు అందుబాటులోకి తేవాలని వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి ప్రజావాణి ద్వారా ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిలో భాగంగా మాట్లాడుతూ... చాలా మంది తమ తమ పనుల నిమిత్తం రోజు వారిగా మండలానికి వచ్చే మహిళలు, స్కూల్ , కాలేజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు,ప్రభుత్వ కార్యాలయాలో పని చేసే మహిళా ఉద్యోగులు మూత్రశాలలు అందుబాటులో లేక చాలా అంటే చాలా ఇబ్బంది పడుతున్నారు కావున మహిళల యొక్క సమస్యను అర్థం చేసుకొని దానికి సంబంధించిన సంబంధిత అధికారులు వెంటనే మూత్రశాలలను అందుబాటులోకి తెచ్చి సమస్యను పరిష్కారం చేయాలనీ కోరారు.

# పాలమూరు యూనివర్సిటీని పాలమూరు పండుగ సాయన్న యూనివర్సిటీగా మార్చాలి ఎల్. వెంకటేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 23 జన సముద్రం న్యూస్
బడుగు బలహీన వర్గాల నాయకుడు పాలమూరు ప్రజా నాయకుడు ముదిరాజ్ ముద్దుబిడ్డ కి గౌరవం దక్కే విధంగా పాలమూరు యూనివర్సిటీకి పండుగ సాయన్న యూనివర్సిటీగా మార్చాలని యావత్ ముదిరాజ్ జాతి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న ముదిరాజ్ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్. తెలంగాణ రాష్ట్రంలో మూడు యూనివర్సిటీలకు నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన మహనీయుల పేర్లతో నియమించడం సంతోషకరం అలాగే ముదిరాజ్ జాతిపిత బడుగు బలహీన వర్గాల కోసం పటేల్ పట్వారి వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల కడుపు నింపిన గొప్ప మహానుభావుడు యోధుడు పండుగ సాయన్న వారిని కూడా రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తూ పాలమూరు యూనివర్సిటీ కి పాలమూరు పండుగ సాయన్న యూనివర్సిటీగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది

# శ్రీరంగపూర్ మడలంలో బైక్ డిసీయం ఢీకొని తల్లికుతూరు మృతి



జనసముద్రంన్యూస్
సెప్టెంబర్ 23 వనపర్తి జిల్లా : శ్రీరంగాపూర్ మండలం నగరాల ఫస్ట్ సెంటర్ గంధం పులెందర్ దంపతులు కుటుంబంతో భార్య, కొడుకు, కూతురు అందరి బైక్ పైన ఆనారోగ్య కారణంగా చికిత్స నిమీతం శ్రీరంగాపూర్ హాస్పిటల్ వెళుతుండగా శ్రీరంగాపూర్ మరియు నగరాల మధ్య కాంక్రీట్ మిషన్ డిసియం ఢీకొని ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు, భార్య, కుతూరు అకాడికి అక్కడే చనిపోయారు భార్య స్వాతి 30 సం.రాలు కూతురు పేరు అశ్విత 6 సం.రాలు కొడుకుకు ఎగిరి గడ్డిలో ఎగిరి క్షేమంగా ఉన్నాడు, గంధం పులెందర్'కు చేయి విరిగి గాయాలతో బయటపడ్డారు. డిసిఎం వాహనం ఓనర్ బుసిరెడ్డిపల్లి గ్రామం కురుమయ్య చెందినది, డీసీఎం డ్రైవర్ ఓవర్ స్పీడ్ వలనే ఈ ప్రమాదం సంభవించింది అన్ని గంధం పులేందర్ పొరుకొన్నారు.

# అనారోగ్యం తో ఉన్న వ్యక్తి కి పరామర్శ,ఆర్థిక సహాయం అందచేత



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 23: స్థానిక మండల కేంద్రంలోని రావినూతల ఎస్సీ కాలనీ కి చెందిన ఇండ్ల బాబు, కొంతకాలంనుండి అనారోగ్యంతో ఉన్నారు. ఆ వ్యక్తిని పరామర్శించిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఇండ్ల బాబు పూర్తిగా కోలుకోవాలని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, తన చికిత్సకు తప్పకుండా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆర్థిక సహాయం అందజేశారు, కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్ పాఠశాలలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి.



సెప్టెంబర్ 23 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాబోవు విజయదశమికి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100సంవత్సరంలోకిఅడుగుపెడుతున్న సందర్భాన ప్రతి మండలంలో సంస్కృతికి, జాతీయభావం బోధన చేసే దేవాలయాలు సరస్వతి శిశు మందిర్ పాఠశాలలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని బైటెక్ నిర్వహించడం జరిగింది RSS నల్గొండ విభాగ్ ప్రచారక్ సత్యం జీ ...శిశు మందిర్ విభాగ్ ప్రముఖ్ నరేంద్రరావు గారు బైటెక్ తీసుకోవడం జరిగింది వచ్చే ఆదివారం 29/ 9/2024 మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకి జాతీయ భావం కలిగిన, మన సంస్కృత భావనతో ఉన్న ప్రముఖుల అందరినీ కలిసి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఆదివారం జరగబోయే సమావేశం లో విభాగ్ అధికారులు పాల్గొని మార్గదర్శనం చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చెనమోని రాములు, చింతపల్లి మండల బిజెపి అధ్యక్షులు శివర్ల రమేష్ ,కార్యదర్శి బొడ్డు మహేష్ ,ఓబిసి జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, సీనియర్ నాయకులు కుక్కడపు రామకృష్ణ , సముద్రంలో నగేష్, నల్ల శివకుమార్, గజ్జ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన డిండి మండల బాలుడు




జనసముద్రం సెప్టెంబర్ 23: డిండి: నల్లగొండ జిల్లా డిండి మండలం గోనకొల్లు గ్రామానికి చెందిన కాంపల్లి జానయ్య చిన్న కుమారుడు రతన్ జాషువా జాతీయ స్థాయి కరాటే పోటీ లో గోల్డ్ మెడల్ సాధించాడు. హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కరాటే,కుంఫు మరియు థైకాండో పోటీలలో నేషనల్ ఫస్ట్ లెవెల్ ఛాంపియన్షిప్ 2024 ను ఈ నెల 22న నిర్వహించారు.ఈ పోటీలలో పలు రాష్ట్రాల నుండి పాల్గొనగా హైదరాబాద్ నాగోల్ లోని భూపతి స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న రతన్ జాషువా కరాటేలో బంగారు పతకం సాధించాడు.తైక్వాండోలో ప్రపంచ విజేత,తెలుగు తేజం,సింధు తపస్వి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నాడు.రతన్ జాషువాతో పాటు అదే స్కూల్లో చదువుతున్న సాయి కీర్తన,రాజశేఖర్ లు కూడా కరాటేలో బంగారు పథకాలు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని,కరాటే మాస్టర్ ను మండల,గ్రామ ప్రజలు అభినందించారు.

# దుద్దిల్ల శ్రీధర్ బాబుని కలిసిన హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులు



జనసముద్రం న్యూస్ హుజూరాబాద్: జమ్మికుంట ఎం పి ఆర్ గార్డెన్స్ లో జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మి రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ ఐటి మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు జమ్మికుంట కి వెళ్ళే మార్గం లో హుజూరాబాద్ లో కాంగ్రెస్ నాయకుల కోరిక మేరకు కొద్దిసేపు కాంగ్రెస్ నాయకులతో ముచ్చటించడం జరిగింది.దానిలో భాగంగా హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్ పటేల్,ఖలీల్ హుస్సేన్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది..

9494184136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube/janasamudram.com

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



సెప్టెంబర్ 23 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అక్షర కంటి ఆసుపత్రి ఆప్టికల్స్ దేవరకొండ వారి సహకారంతో సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ఎస్ఐ బి యాదయ్య ప్రారంభించి మాట్లాడారు. చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ జర్నలిస్టులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ప్రజలకు తన వంతు సహకారంగా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలను వెలిక్కి తీయడంతో పాటు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది కంటి వైద్య పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, పత్రిక విలేకరులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం ముందుకొస్తున్న నాన్ రెసిడెన్షియల్ గ్రూప్
## అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు బహుకరించిన గ్రూప్ సభ్యుడుగెల్లి దయాకర్



మునగాల ప్రతినిధి
జనసముద్రం న్యూస్:సెప్టెంబర్ 23 సూర్యాపేటజిల్లామునగాలమండలం రేపాల గ్రామానికి చెందిన నాన్ రెసిడెన్షియల్గ్రూప్ సభ్యులు గ్రామ అభివృద్ధి కోసం ముందుకొస్తున్నారు తాజాగా రేపాల గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం మంచినీరు నల్ల బాగు చేయించి అలాగే రేపాల గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు పిల్లలు కూర్చోవడానికి కుర్చీలు లేవని తెలుసుకొని పిల్లల కోసం కుర్చీలు తీసుకురావాలని ప్రయత్నంతోనే నాన్ రెసిడెన్షియల్ గ్రూపులో తెలియజేసిన అదే గ్రామానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త తుమ్మ సతీష్ గ్రూపులో పెట్టగానే వెంటనే స్పందించినటువంటి అదే గ్రామానికి చెందిన నాన్ రెసిడెన్షియల్ గ్రూప్ సభ్యులు గెల్లి దయాకర్ సుమారు ఎనిమిది వేల రూపాయలతో గ్రామానికి చెందిన మంచినీరు నల్ల బగు చేయించి అంగన్వాడి పిల్లలకు కుర్చీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మ సతీష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏ సమస్య ఉంది అన్ని నాన్ రెసిడెన్షియల్ గ్రూపులో పోస్ట్ చేయగానే స్పందిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బెజవాడ శ్రీలత , సామాజిక సేవ కార్యకర్త కందిబండ సురేష్, తుమ్మ స్రవంతి,అంగన్వాడి ఆయమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన రోడ్డును బాగు చేసుకున్న యువకులు



జన్నారం రిపోర్టర్
జనసముద్రంన్యూస్,సెప్టెంబర్ 23 మంచిర్యాలజిల్లాజన్నారంమండలం లోని దేవునిగూడెం గ్రామ యువకులు గుంతల మయంగా మారిన రోడ్డును బాగు చేసుకున్నారు. దేవునిగూడెం గ్రామం నుండి మందపల్లి ప్రధాన రహదారి వరకు ఉన్న రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆ గ్రామ నాయకులు, యువకులు సోమవారం ఆ గుంతలలో మొరం పోయించి బాగు చేసుకున్నారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అఖిలభారత విద్యార్థి పరిషత్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా గద్దె నితిన్




జనసముద్రంన్యూస్,సెప్టెంబర్ 23
విద్యార్థి నాయకుడు ఉత్సాహవంతుడు భువనగిరి పట్టణానికి చెందిన నితిన్ అఖిలభారత విద్యార్థి పరిషత్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా నితిన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో శ్రీ వినాయక భక్త భజన మండలి సభ్యులు ఏ బి యూ పి ప్రధాన కార్యదర్శి గద్దె నితిన్ కు శాలువాగప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నితిన్ మాట్లాడుతూ నితీష్ కుమార్ మాట్లాడుతూ నా ఎన్నిక ద్వారా ఇంకా బాధ్యత మరింత పెరిగిందని విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన పోరాటాలు చేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సామాజికంగా సేవా కార్యక్రమాలతోపాటు యువజన విద్యార్థి సంఘాలను చేసి వారికి నైపుణ్యం శిక్షణ తరగతులు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నా నియమగానికి సహకరించిన జిల్లా రాష్ట్ర ప్రజలకు పెద్దలకు తెలిపారు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వినాయక భక్త భజన మండలి సభ్యులు ప్రసన్నకుమార్ రమేష్ వినోద్ వినయ్ రవి శ్రీనివాస్ యశ్వంత్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ఫ్యాక్షను తలదన్నేలా రేవంత్ రెడ్డి పాలన

- ఇందిరమ్మ పాలన అంటే విపక్ష ఎమ్మెల్యేల ఇండ్లపై దాడులా..?
- ప్రజలకు అందుతున్న వైద్యంపై నిలదీస్తే నిరంకుశత్వం.. అరెస్టుల పర్వమా..?
- విద్య, వైద్యంపై అవగాహన లేక గుడ్డెద్దు చేనులో పడ్డట్లు కాంగ్రెస్ ప్రభుత్వం తీరు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలఅరెస్టు ను.. ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్ 23: ఇందిరమ్మ పాలనను తెస్తామని అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో, రాయలసీమ ఫ్యాక్షన్ ను తలదన్నేలా రాక్షస పాలన కొనసాగిస్తుందని, విపక్ష ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి వారి ఇండ్లపై దాడులకు తెగబడుతూ అక్రమ అరెస్టుల పర్వాన్ని చూస్తుంటే రాష్ట్రంలో రేవంత్ పాలన గుడ్డెద్దు చేనులో పడ్డట్లు మారిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితెలా సతీష్ కుమార్ ఎద్దేవా చేశారు.సోమవారం ఒక పత్రిక ప్రకటనలో సతీష్ కుమార్ ఈ విధంగా పేర్కొన్నారు.

రాష్ట్రంలో వైద్య ఆరోగ్య పరిస్థితులపై ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీసేందుకు గాంధీఆసుపత్రికి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను నిర్బంధంగా అరెస్టు చేసి తీసుకెళ్లిన తీరు అమానుషమని,మెదక్ జిల్లా నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగ్రామంలో ఆమె ఇంటిపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తానని ఎమర్జెన్సీని తలపించేలా విపక్ష పార్టీ నాయకులను ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను టార్గెట్ చేసి నిర్దాక్షిణ్యంగా పోలీసుల ఎదుట దాడులకు తెగబడుతున్నారంటే ఎమర్జెన్సీ ని మించి రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగిస్తున్నట్లు అభివర్ణించారు.

ఈ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు,గూండా రాజ్యం నడుస్తుంది.

ప్రజలయొక్క హక్కులు పూర్తిగా కాలరాయబడ్డాయని మండిపడ్డారు. మొన్న సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీష్ రావు కార్యాలయం మీద దాడి, హైదరాబాదులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి,నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి, నేడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో గూండా రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుందని దుయ్యబట్టారు.తెలంగాణను మరో బీహార్ మాదిరిగా మార్చేశారన్నారు.కాంగ్రెస్ నాయకత్వంప్రోత్సాహంతోదాడులుజరుగుతున్నాయని ఆరోపించారు.రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడిచేసేవిధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని. దేశంలో తెలంగాణ పోలీసులు అంటే మంచి పేరు ఉండేది, కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి పోలీసులను చెడగొడుతున్నారని విమర్శించారు. 10సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది, ఏనాడైనా విపక్ష ఎమ్మెల్యేల ఇంటిపైన దాడి జరిగిందా అని ప్రశ్నించారు. దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను గుర్తించి తక్షణమే వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

- ప్లకార్డులతో నిరసన
-కార్మిక చట్టాలను రక్షించుకుందాం.
-సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్.





జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:సెప్టెంబర్ 23: కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్నదానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 23న బ్లాక్ డే కార్యక్రమాన్ని చేపట్టాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలోకార్మికవ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్లకార్డు లతో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. 2019 సం,లో వేతనాలకోడ్ ను 2020సం,లో ఐఆర్ కోడ్ ను , ఓ.ఎన్.హెచ్ కోడ్ , సామాజిక భద్రత కోడ్ మొత్తము నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిందన్నారు. అంతకుముందు కార్మికులకు ఉన్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులనుకాలరాస్తూ,విదేశీ,స్వదేశీపెట్టుబడుదారుల యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను కట్టబెట్టే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. పార్లమెంట్లో ప్రజాస్వామ్య బద్దంగా చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ముగాస్తు గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్ లను రద్దు చేస్తూ రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు జరిగిన సమరశీల ఉద్యమాలు జరిగిన బిజెపి ప్రభుత్వం కార్మికుల పోరాటాలను లెక్కచేయకుండా 2024సం, లో పార్లమెంట్లో ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా లేబర్ కోడ్ రద్దు చేయాలని వ్యతిరేకించినప్పటికీ కూడా బిజెపి కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి నిశ్చయించుకుందని అన్నారు.కార్మికులు హక్కులు ఆరోగ్యం సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే ఈ లేబర్ కోడ్ లను నిరసిస్తూ కార్మికులు వేలాది మంది పాల్గొని వీటికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు.కార్మికులు హక్కుల కోసం 8 గంటల పని కోసం ప్రాణ త్యాగాలు చేసి, పోరాటాలు చేసి హక్కులను సాధించుకుంటే బిజెపి ప్రభుత్వం వాటిని కాలరాసీ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఒక పక్క భారతదేశంలో నిత్యవసరాల సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా వాటిని పట్టించుకోకుండా గాలికి వదిలేసి కార్మికులకు కనీస వేతనం పెంచకుండా ఇబ్బందుల పాలు చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని, అందుకోసమే మనం బ్రతకడం కోసం కనీస వేతనాలు నెలకి 26 వేల రూపాయలు వేతనం కావాలి, కార్మిక హక్కులను రక్షించుకోవాలి, 8 గంటల పని దినాలను అమలు చేసుకునేందుకు పెద్ద ఎత్తున బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాగర్, సుధాకర్, విలాస్, కాంతమ్మ, సత్తక్క, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# పగిళ్ల మహేశ్వరి కుటుంబానికి అండగా నిలుస్తున్న దాతలు

## గణపవరం గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యూత్ అంబేద్కర్ యూత్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేత

మునగాల ప్రతినిధి

జనసముద్రం న్యూస్:సెప్టెంబర్ 23



పగిళ్ల మహేశ్వరి కుటుంబానికి అండగా నిలిచి 22900 సహాయం చేసిన శ్రీకృష్ణ యూత్ గణపవరం అంబేద్కర్ యూత్ 3000 రూపాయలు సహాయం...వివిధదినపత్రికలో వచ్చిన కథనానలకు స్పందించి గణపవరంలోని తల్లిదండ్రులు లేని నిరుపేద రజక కుటుంబానికి చెందిన పగిళ్ల మహేశ్వరి మృతి చెందగా వారి తమ్ముళ్లు పగిళ్ల సాయి భార్గవ్ నందకిషోర్ వృద్ధురాలైన నాయనమ్మ కూ అండగా గణపవరం గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యూత్ సభ్యులు యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు పచ్చిపాల నవీన్ యాదవ్ 22 వేల 900 అలాగే గణపవరం అంబేద్కర్ యూత్ సభ్యులు రూపాయలను శ్రీకృష్ణ యూత్ సభ్యుల నుంచి సేకరించి సోమవారం నాడు పగిళ్ల మహేశ్వరి చిత్రపటానికి నివాళులర్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఇసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సహాయం ఫౌండేషన్ చైర్మన్ పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఆనాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు పేదల సంక్షేమం కోసం ఉచిత విద్య ఉచిత వైద్యం కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వైయస్సార్సీపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అభ్యర్థన మేరకు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ గా రెడ్డి గారు ఆనాడు ఫీజు రియంబర్స్మెంట్ పెట్టి పేద పిల్లలు ఉచితంగా చదువుకొని డాక్టర్లు ఇంజనీర్లు అయ్యారని అలాగే పేదవాడు ఉచితంగా వైద్యం చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టాడని పేద పిల్లలు ఉచితంగా చదువుకోడానికి మోడల్ స్కూల్లో గురుకులాలు సంక్షేమ హాస్టల్లో రైతులకు ఉచిత విద్యుత్తు వికలాంగుల సంక్షేమం కోసం రైతు కూలీల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడ్డారని ఆయన కొనియాడారు రాజన్న కన్నరాజ్యం పేదవానికి ఉచిత విద్య ఉచిత ఆరోగ్యం కోసం పాటుపడ్డారని అలాంటి పాలనను ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం నుంచి చిల్లి గవ్వ కూడా ఆర్థిక సాయం అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అన్ని కులాలలో పేదవారు ఉన్నారని వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషిచేసి ప్రతి కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సాయం చేసి ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని అన్నారు విద్యా వైద్యం వల్ల ఎంతోమంది నిరుపేదల బ్రతుకు చిత్రాలు చిద్రమవుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వాల స్పందించి ఆనాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి సంక్షేమ పథకాలను ప్రస్తుతం ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని పిలుపునిచ్చారు భూమిలేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించి గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలని అన్నారు ప్రతి గ్రామంలో ధనవంతులు సహాయం చేస్తే పేద అనాథ కుటుంబాల గుండెలు ఆగిపోవని పెద్ద మనసుతో పేదల పట్ల డబ్బున్న వారు కనికరం చూపాలని ఆయన వేడుకున్నారు కార్యక్రమంలో శతకోటి వీరయ్య పగిళ్ల వేణు కట్టబోయిన శివ పచ్చిపాల లింగరాజు గంధం వినోద్ గంధం సాయి వంశి దాసరి సతీష్ పగిలి సైదులు పగిళ్ల చంద్రరావు పగిళ్ల శ్రీను వేల్పుల వినోద్ నరేష్ చెవిరాల పోతులూరిచారిఅంబేద్కర్యూత్సభ్యులుపాల్గొన్నారు

# పెబ్బేరు పట్టణంలో హిందువులు నిరసన



జనసముద్రము సెప్టెంబర్ 23 పెబ్బేరు తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ పైనా హిందూ జాగృతం ఆధ్వర్యంలో పెబ్బేరు పటణంలో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు, సనహసణ ధర్మని భంగం కలిగించి హిందువుల ఆరాధ్య దైవం తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం, అలాంటి లడ్డూను కల్తీ చేసిన ఎంతటి ఎవరైనా సరే సహించేది లేదు అన్ని హిందూ జాగృతం హిందువులు అన్నారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాలలో ప్రధానమైనది అన్ని లడ్డులలో తిరుపతి లడ్డుకు ఉన్న ప్రాముఖ్యత దేనికీ లేదంటే అతిశయోక్తి కాదు, సాక్షతూ ఆ భగవంతుని స్వరూపం లడ్డు, అందుకే తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదాన్ని భౌగోళిక ఉత్పత్తి లైసెన్సు ఇచ్చారు, ఇంతాటి ప్రాముఖ్యత భక్తితో ఉన్నా లడ్డూను కల్తీ హిందువుల మనోభావాలు దెబ్బతీసేందుకే ఇంతటి ఘోరం జరిగింది హిందువుల ఆరాధంగా బహించే లడ్డు ప్రసాదం తయారు చేసే విధానం సరి చూసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము కఠినమైన చర్యలు తీసుకోవాలని పెబ్బేరు హిందూ జాగృతం వారు పేర్కొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠాలను పట్టుకున్న పోలీసులు

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్.





జనసముద్రం జిల్లా ప్రతినిధి:

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని, యాదాద్రి భువనగిరి,మల్కాజిగిరి జోన్ లలో రాత్రి సమయంలో ఎలక్ట్రికల్ పోల్స్ నుండి అల్యూమినియం విద్యుత్ వైర్లు,ట్రాన్స్ఫార్మర్ల నుండి రాగి తీగల చోరీ కి పాల్పడుతున్న ఎనిమిది మంది సభ్యుల అంతరాష్ట్ర ముఠాను వలపన్ని పట్టుకున్న బొమ్మల రామారం పోలీసులు.పట్టుబడిన అంతరాష్ట్ర ముఠా సభ్యులు బిక్రం కుమార్ సింగ్,మహేందర్ రాం,రాం కుమార్ సింగ్,గోవింద్ మండల్,శ్రావణ్ మహేతో,ప్రదీప్ కుమార్ మిశ్రా,రాజ్ కుమార్ రాయ్ అనే ఎనిమిది మంది సభ్యుల ముఠా తెల్లవారు జామున రామస్వామి తండా సమీపంలో విద్యుత్ సంబాల అల్యూమినియం వైర్ల చోరీకి పాల్పడుతుండగా అదుపులోకి తీసుకున్నారు పోలీసులు, పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా గతంలో 46 దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.పట్టుబడిన నిందితుల నుండి 2 లక్షల 73 వేల నగదు, ఓ ఎర్టీగా కారు, ఓ ట్రాలి ఆటో, మారుతీ ఎక్సెల్-6వాహనం,200 ల కిలోల రాగితీగ,8 మొబైల్ ఫోన్స్,చోరీలకు పాల్పడిన పరికరాలు స్వాదీనం చేసుకున్నట్లు,స్వాదీనం చేసుకున్న మొత్తం విలువ సుమారు 35 లక్షల వరకు ఉంటుందని భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర మీడియా సమావేశంలో తెలియజేశారు.గత రెండేళ్లుగా పోలీసుల కన్నుగప్పి దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను వలపన్ని,చాకచక్యంగా పట్టుకున్న బొమ్మల రామారం ఎస్సై శ్రీశైలం, రూలర్ సీఐ ప్రభాకర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ రాజు,మెహబూబ్ లను డీసీపీ అభినందించారు.

# నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి 60 కోట్లు మంజూరు

- శనిగరం చెరువు పరిశీలన
- మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన



జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 23: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు.వివిధ మండల కేంద్రాలు గ్రామాల్లో పర్యటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొదట కోహెడ మండలంలోని శనిగరం చెరువును పరిశీలించారు. చెరువులో గంగమ్మ కి పసుపు ,కుంకుమ పూలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను స్థానికులు మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు.

గ్రామంలో ఉన్న గుట్ట నుండి వరద నీరు గ్రామంలోకి ,హాస్టల్ లోకి వస్తుందని గ్రామస్తులు తెలిపారు.

గుట్ట నుండి వచ్చే నీటిని ప్రోక్లెయిన్ తో డ్రెయిన్ సిస్టమ్ ద్వారా పంపించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం బీసీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం వారికి ఉన్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ లో బోర్ కావాలని , టాయిలెట్స్ ఇబ్బంది ఉందని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకొచ్చారు .వెంటనే అధికారులతో మాట్లాడి వెంటనే హాస్టల్ లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

తంగలపల్లి గ్రామంలో డబుల్ రోడ్డు పనులకు విద్యుత్ స్తంభాలు షిఫ్టడ్ కోసం ఇప్పటికే 5 లక్షలు సంక్షన్ చేసినప్పటికీ పనుల అలస్యంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. పోల్స్ త్వరగా షిఫ్ట్ చేసి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

అనంతరం కోహెడ మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. కొన్ని సమస్యలు వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అక్కడే టీ కొట్టు వద్ద స్థానికులతో ముచ్చటించారు. అనంతరం చిగురు మామిడి మండల కేంద్రం వెళ్తుండగా మార్గమధ్యంలో ఆటో లో వెళ్తున్న మహిళలతో ముచ్చటించారు. త్వరలోనే రేషన్ కార్డులు,ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చిగురు మామిడిమండలకేంద్రంలోపార్టీకార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని ఎవరికైనా రాకపోతే ఏఈవో లకి కలిసి సమాచారం ఇవ్వాలన్నారు. నియోజకవర్గాన్ని ఇచ్చిన మాట ప్రకారం ప్రగతి పథంలో తీసుకెళ్తామని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణం,మరమత్తులు , బ్రిడ్జీల నిర్మాణానికి 60 కోట్లు మంజూరు అయ్యాయని ఇంకా ఎక్కడైనా ఉంటే రెండవ విడతలో మంజూరు చేస్తున్నామన్నారు. ఎక్కడా రోడ్లు లేని గ్రామం ఉండకూడదని తన లక్ష్యమని గుర్తు చేశారు.

అనంతరం వి. సైదాపూర్ మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల ప్రజలతో మాట్లాడారు. మండలంలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.. స్థానిక మహిళలతో మాట్లాడారు.వారిసమస్యలపై ఆరా తీశారు.కార్యక్రమంలో కోహెడ ,చిగురు మామిడి, వి. సైదాపూర్ మండల అధ్యక్షులు ,ముఖ్య నేతలు ,అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగే నాలుగు కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలి

- కార్మిక వ్యతిరేక చట్టాలను..
- నూతన చట్టాల ప్రతులు దగ్ధం..




జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, సెప్టెంబర్ 23: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్త చట్టాల ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హక్కుల సాధన కోసం కార్మికుల సంఘాలు ఏర్పాటు చేసుకుంటారని అలా కాకుండా కొత్త చట్టం తీసుకొచ్చి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పనికి తగ్గ వేతనం పొందే విధంగా కార్మికులు పోరాటం చేస్తారని, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకొచ్చారని ఆరోపించారు. కార్మికులకు నష్టం కలిగే నాలుగు కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సిఐటియు నాయకులు మంద రాజు, గోవర్ధన్ రెడ్డి,సోములు, క్రాంతి, సతీష్, గౌస్, అజిమ్, వెంకన్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram